నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 14 మార్చి 2024 పేజీలు 12
ప్రకాశం బాపట్ల

# పశ్చిమాన తెదేపాకే జేజేలు

## గిద్దలూరు వైకాపాకు భారీ షాక్
## ముత్తుముల సమక్షంలో భారీగా చేరికలు



పశ్చిమ ప్రకాశంలో వైకాపా పునాదులు కదులుతున్నాయి.. ఇప్పటికే అవినీతి అక్రమాలను మూటకట్టుకున్న వైకాపా నాయకులు గెలవలేరని సర్వేలు తేల్చేశాయి. దీంతో వైకాపా అధిష్టానం అక్కడ నాయకులను ట్రాన్స్‌ఫర్ చేసినా ఉపయోగం లేదు. ఇప్పటికే ప్రజలు తెలుగుదేశానికే జైకొడుతున్న తరుణంలో పశ్చిమ ప్రకాశంలోని ముఖ్యంగా గిద్దలూరు నియోజకవర్గంలో టిడిపిలోకి కొనసాగుతున్న వలసలతో వైకాపాకు చెమటలు పడుతున్నాయి.

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

గిద్దలూరు నియోజకవర్గం లోని పలు మండలాల్లోని వైకాపా క్యాడర్ ఆ పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు టిడిపి ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరుతున్నారు. తాజాగా గ్రామ సర్పంచ్, అయిదుగురు వార్డు మెంబర్లు, విద్యా కమిటీ చైర్మన్ టిడిపిలో చేరడంతో వైకాపాకు ప్రతికూల పవనాలు వీస్తున్నట్లు స్పష్టమౌతుంది. గిద్దలూరు మండలం, పొదలకొండపల్లె గ్రామ పంచాయతీ వైసిపి నాయకులు చేరెడ్డి జయరామి రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బమ్మ, అయిదుగురు వార్డు మెంబర్లు, విద్యాకమిటీ చైర్మన్ వారి అనుచరులు 250 మందితో సహా వైకాపాను వీడి, గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ

మిగతా 3లో

## 50 ఏళ్లలో జరగని అభివృద్ధి చేశా

చిన్నగంజాం నుంచి తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు

పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



3 లో...



గిఫ్టులు తీసుకొని వెళుతున్న ఐకెపిలోని విఓఏలు

3 లో...



# అధికారుల బరితెగింపు

- వైకాపా అభ్యర్థులను గెలిపించాలని ప్రభుత్వ కార్యాలయంలో సమావేశం
- తలుపులు మూసి సమావేశం ఏర్పాటు చేసిన ఏసి వసుంధరాదేవి
- సమావేశంలో పాల్గొన్న విఓఏలు, ఏపిఎం, సిపిలకు వైకాపా నాయకుల కానుకలు
- సమావేశానికి రాని వారి కానుకలు ఏపిఎం గదిలో భద్రం
- ఇలాంటి అధికారులు, సిబ్బంది ఎన్నికలు సక్రమంగా నిర్వహిస్తారా?
- మొన్న వాలంటీర్లకు భారీ నజరానాలు.. నేడు అధికారులు, ఉద్యోగులకు
- అంతా బహిరంగంగా జరుగుతున్నా పట్టనట్లు కలెక్టర్, క్షేత్రస్థాయి అధికారులు
- ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

వైకాపా నాయకుల ప్రలోభాలకు అంతు లేకుండా పోయింది. నిన్నటి వరకు వాలంటీర్లకు భారీగా నజరనాలు ఇచ్చి ప్రసన్నం చేసుకుంటూ వచ్చారు. నేడు ఏకంగా అధికారులు, ఉద్యోగులకు గిఫ్టులు ఎరగా వేస్తున్నారు. ఇందంతా బహిరంగంగా జరుగు తున్నా జిల్లా కలెక్టర్ నుంచి దిగువస్థాయి అధికారి వరకు తమకు సంబంధం లేదని వ్యవహరిస్తున్నారు. ఎన్నికలకు ముందే ఈ విధంగా ప్రలోభాలతో వైకాపా అభ్యర్థులు తెగబడుతుంటే ఇక ఎన్నికల పరిస్థితి ఏమిటి.. నేడు నిరోధించలేని అధికార యంత్రాంగం.. ఎన్నికల్లో ఏ విధంగా వారిని అడ్డుకుంటారు. ఇదీ ప్రకాశం జిల్లాలో అధికారుల తీరుపై నిలదీస్తున్న ప్రజలు. తాజాగా ముండ్లమూరులో అధికారులు, ఉద్యోగులు తలుపులు మూసుకొని సమావేశం పేరిట వైకాపా అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని వారి నుంచి కానుకలు తీసుకోవడం ఎన్నికల సంఘం వరకు చేరింది.

# అరాచక పాలన అంతం ఖాయం

**సూర్యప్రతినిధి, గుంటూరు**

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనకు అంత మొందించి, 5 కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంతో ఏకతాటిపైకి వచ్చిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోంది. ఈనెల 17న చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వేదికగా నిర్వహించే భారీ బహిరంగ సభ ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తుకు దశ, దిశ నిర్దేశించబోతోంది. నభూతో నభవిష్యత్ అనే విధంగా నిర్వహించేబోయే సభా ప్రాంగణం వద్ద టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బుధవారం ఉదయం 9.32 గంటలకు భూమి పూజ చేసి ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. ప్రాంగణం వద్ద పనులను యువ నేత ప్రారంభించారు. పొత్తు కుదిరిన తరువాత నిర్వహిస్తున్న మొదటి సభ కావడంతో మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. 2014లో కూడా మూడు పార్టీలు కలిసి గుంటూరు జిల్లా నుంచే ఎన్నికల ప్రచారం

మిగతా 3లో

- 200 ఎకరాల్లో భారీ బహిరంగ సభకు శ్రీకారం
- 17న బొప్పూడి వేదికగా భారీగా సభా ఏర్పాట్లు
- భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టిన నారా లోకేష్
- సభాకు హాజరుకానున్న ప్రధాని మోదీ, టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్





# 16న టిడిపిలోకి మాగుంట ఫ్యామిలీ

## ఉండవల్లి నివాసంలో అధినేత చంద్రబాబు సమక్షంలో
## తండ్రి, తనయుడు పుచ్చుకోనున్న తెదేపా తీర్థం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలుగు దేశం పార్టీలోకి చేరే ముహర్తం ఖరారైయ్యింది. ఈ నెల 16వ తేదీన తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఉండ వల్లిలోని ఆయన నివాసంలో తనయుడు రాఘవరెడ్డితో కలిసి టిడిపి తీర్థం పుచ్చుకోనున్నారు. శనివారం సాయంత్రం 4 గంటలకు తెదేపాలో చేరుతున్నట్లు ఒంగోలు మాగుంట కార్యాలయం నుండి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రకాశం జిల్లా ప్రజలకు, మాగుంట అభిమానులకు, శ్రేయోభిలాషులకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు మాగుంట కుటుంబంపై ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలు ఎలాంటి అభిమానం ప్రేమ చూపించారో, అదే విధంగా ఇక ముందు కూడా మాగుంట కుటుంబపై ఆదే విధంగా ప్రేమను, అభిమానాన్ని, ఆశీస్సులను అందించాలని మాగుంట పేర్కొన్నారు.

# రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించుటకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి పి రంజిత్ భాష పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన వెంటనే ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుందన్నారు. ఇప్పటివరకు వివిధ రకాల ఫారం లు 4700 పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా పరిష్కరించుటకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్ కు రాలేని 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ అవకాశం ఉందని, అయితే నోటిఫికేషన్ విడుదలైన 5 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అవకాశం ఉన్నంతమేరకు పోలింగ్ స్టేషన్ కు హాజరై ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వృద్ధులను, దివ్యా ంగులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి మాల్యాద్రి , టిడిపి నుండి షేక్ మహమ్మద్ గౌస్ భాషా , బిజెపి నుండి రామకృష్ణ ,కాంగ్రెస్ పార్టీ నుండి రవి, బి ఎస్ పి నుండి కోటేశ్వరరావు, సి పి ఐ(యం) నుండి కోటేశ్వరరావు, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి బాలాజీ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజలను జాగృతం చేసిన రాయప్రోలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగువారిని ఐక్యం చేసి, వారిలో ఆంధ్రోద్యమ స్ఫూర్తిని రగిల్చారు మహాకవి రాయప్రోలు సుబ్బారావు. ఆయన కవిత్వంలో ఆంధ్రా భిమానం వెల్లువలా ప్రవహిస్తుంది. ప్రజలలో జాతీయ భావ జాగృతి కూడా కలిగించారు. ఏ దేశమేగినా ఎందు కాలిడినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని అంటూ ఎలుగెత్తి చాటారు. ఆంధ్రుల గత వైభవం ప్రధానంగా ఆయన రచనలు సాగించారు. తెలుగు తల్లి అనే భావనకు జీవం పోసి, బాపట్లను తెలుగు తల్లి పుట్టినిల్లుగా మార్చారు. తెలుగు భాషను తల్లి కంఠంలో మల్లెపూదండ వేశారు. ఆ విధంగా ఆయన తెలుగు సాహిత్యంలో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నారు. రాయప్రోలు సుబ్బారావు బాపట్ల వాసి కావడం, బాపట్ల బోర్డు స్కూల్లో విద్యాభ్యాసం చేయడం మనందరికీ గర్వకారణం. రాయప్రోలు సుబ్బారావు 132వ జయంతి సందర్భంగా బుధవారం పురపాలక ఉన్నత పాఠశాలలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, ఇంఛార్జి హెచ్ ఎం వి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సాంబశివ రావు, నారాయణ, శ్రీనివాస్, మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం ఓటరు విజ్ఞానంపై రౌండ్ టేబుల్ సమావేశం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ లక్ష్యాల పరిరక్షణ అందరి కర్తవ్యం భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం ఎన్నికలు ఓటరు చైతన్యం ప్రజాస్వామిక పంచ ప్రమాదాలు పై బుధవారం బాపట్ల ఎన్జీ హోమ్ లో చర్చా పత్రం పరిష్కరించారు. అనంతరం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశాన్నిదేశించి ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ధనం ఓట్లు డబ్బు సంస్కృతి పెరిగిపోయిందని, కులం, కులతత్వం, మతం మతతత్వం పెరిగిపోయిందని, మద్యం సారా వంటి ప్రలోభాలు, నేరస్థ, అవినీతి రాజకీయాలు పెరిగిపోయా యని ఈ ఐదు అంశాలు ప్రజాస్వామ్యానికి పంచ ప్రమాదాలైన వీటిపై ప్రజల్లో చైతన్యం పెరగాలని ఆయన కోరారు. ఫోరం పర బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ బండికళ్ల బాబురావు, ఆట్ల బాలాజీ రెడ్డి ప్రసంగించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో డివి రమణయ్య, లింకన్, మారుతీ రావు,శివ శంకర్ రెడ్డి , మల్లికార్జున రెడ్డి, జి సుగంధరావు, దాసరి లక్ష్మి, నిర్మలమ్మ ,మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని సేవలో విహెచ్పి



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఉప్పరపాలెం లో మల్లికార్జున బృందావనం రామ మందిరంలో విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళా ప్రముఖ్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో శ్రీ రామ రక్షాస్తోత్రం, రామనామా సంకీర్తన, సత్సంగం జరిగింది బండ్రెడ్డి రజని ఆలయ కమిటీకి రామయ్య తండ్రి యొక్క గుడి అభివృద్ధికి 1116/- లు అందించిన అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.రజని భారతీయ సంస్కృతి గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో సింగారావు, మద్దుల వెంకటేశ్వర్లు, గృహలక్ష్మి, లలిత, కళ, ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు.

## 491 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీ, బిజెపి ఉమ్మడి ఎం.ఎల్.ఏ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు 491 వ రోజు హైదరాబాద్ కి చెందిన వల్లభనేని శ్రీనివాస్-శ్రీదేవి పెళ్లి రోజు సందర్భంగా వారి సహకారంతో 350 మంది పేదలకు అన్న వితరణ జరిగింది.

# దేశ ప్రయోజనాల కోసం ఇండియా కూటమిని గెలిపించండి: శ్రీధర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ ఆంధ్రాను నమ్మించి మోసం చేసిన మతోన్మాద మోదీని, ఆంధ్ర నియంత పాలకుడు జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఓడిద్దాం ఇండియా కూటమిని గెలిపిద్దాం దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకుందాం అంటూ పిలుపునిచ్చారు సిపిఐ పార్టీ బాపట్ల జిల్లా సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్.బుధవారం బాపట్ల సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయం లో పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశ కార్యక్రమంలో జెల్ది భాగ్య శ్రీధర్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి అధికారం కోసం మాయ మాటలు మోసపూరిత పథకాలతో తిరిగి అధికారం చేపట్టి రాష్ట్రాన్ని గుజరాతీయులకు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని పోలవరం నిర్మాణం చేయని విభజన హామీలు అమలు చేయని ప్రత్యేక హోదా కల్పించని మోదీకి ఆంధ్రాలో అడుగుపెట్టె అర్హత లేదని రాష్ట్రాన్ని అన్ని విధాల అప్పుల ఊబిలో నెట్టి రాష్ట్ర అభివృద్ధి చేయని జగన్ కు ఓటు అడిగే అర్హత లేదని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మోడీతో పొత్తు పెట్టుకున్న పార్టీలను వ్యతిరేకించి ఇండియా కూటమి భాగస్వాములను బలపరిచి దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకోవాలని శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మామిడి బత్తుల అశోక్, కంచర్ల యేసు రత్నం, కోకి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జంకె ను కలిసిన ఆటోనగర్ నాయకులు



మార్కాపురం,మేజర్‌న్యూస్: నూతనంగా ఏపీఐఐసి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మాజీ ఎమ్మెల్యే, వైకాపా జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డిని బుధవారం ఆటోనగర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువాలతో, పూలమాలలతో జంకె ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆటోనగర్ గౌరవ అధ్యక్షులు, మాజీ ఎయంసీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, అధ్యక్షుడు ఎంఆర్కే బాషా,సెక్రటరీ వెన్నా శ్రీనివాస్ రెడ్డి,వలి పలువురు ఆటోనగర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యలేకుండా అధికారులు కృషి చేయాలి: ఎంపీపీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని పంచాయితీల పరిధిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు రాని వ్వకుండా ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, కార్యదర్శులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరినాథ్ బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఈ నెలాఖరులోపు కృష్ణా జలాలు కాలువలకు రానున్నాయని నీటిని పంచాయితీచెరువులలో నింపుకొని ప్రజలకు తాగునీటి యిద్దడి రానివ్వకుండా చూడాలన్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ రావు సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్లు, సచివాలయాలు ప్రారంభం చేసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికలు కొద్ది రోజుల్లోనే ఉన్నాయి కనుక అధికారులు ఒకవక్క ఎన్నికల విధులు నిర్వహిస్తూనే మరో ప్రక్క గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. కుళ్ళు కుతంత్రాలతో ఏవేవో మాయ మాటలు చెబుతారని అవి అన్ని మీరు నమ్మవద్దు అన్నారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో చెప్పిన అన్ని పథకాలు 99 శాతం పూర్తి చేశారని మరలా రెండవ సారి కూడా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుందామని ఆయన చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు కృషి చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు తోటకూర సుబ్బారావు, ఉప్పాడ వెంకటేశ్వర్లు(సంటి), ఎంపీటీసీ నాజర్ ఖాన్, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖలమండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మై ఫస్ట్ ఓటు ఫర్ సి బి ఎన్ కార్యక్రమంలో ప్రథమ స్థానం నిలిచిన బాపట్ల



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మై ఫస్ట్ ఓటు ఫర్ సి బి ఎన్ క్యాంపెయిన్ కార్యక్రమం ముగించిన సందర్భంగా బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మై ఫస్ట్ ఓటు ఫర్ సిబిఎన్ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ స్టేట్ లో ప్రథమ స్థానంలో ఉండటంవల్ల బాపట్ల వారియర్స్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో లీడర్స్ తాత హరిచంద్ర ప్రసాద్, వేగేశన రాకేష్ వర్మ, వారియర్స్ పల్లం సరోజిని పరిశ గోపి, గ్లోరియానెట్, ఎర్రకుల నాగరాజు,కాటూరి నవీన్ ను అభినందించారు. ఇందులో భాగంగా బాపట్ల మహిళా పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని స్టేట్, పార్లమెంట్, మహిళలో ప్రథమ స్థానంలో నిలిచారు. రెండవ స్థానం, స్టేట్ 7వ స్థానం పరిశ గోపి, మూడవ స్థానం గ్లోరియానెట్, నాలుగవ స్థానం ఎర్రకుల నాగరాజు, ఐదవ స్థానం నవీన్ ఉన్నారు.నరేంద్ర వర్మ మాట్లాడుతూ రేపు రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త మరింత ఉత్సాహంగా పనిచేయాలని తెలియజేస్తూ వారియర్స్ కు లీడర్స్ కు మరొకసారి అభినందనలు తెలియజేశారు.

# బీసీలను ఓట్ బ్యాంక్ గా చూస్తున్నా పార్టీలకు బుద్ధి చెప్తాం: కేసన శంకరరావు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పార్టీ అధికారంలోకి రావటానికి బీసీలకు కల్లబొల్లి మాటలు చెప్పి కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. బాపట్ల జిల్లా కేంద్రంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో రావడానికి బీసీల అభ్యున్నతికి ప్రత్యేక చట్టాలను, నిధులు కేటాయిస్తున్నామని చెబుతున్న మాటలు అధికారం వచ్చాక నీటి మీద బుడగలుగా మారుతున్నాయన్నారు. ఇంకెన్నాళ్లు మభ్యపెట్టి బీసీలను మోసం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. బీసీలకు సీట్ల కేటాయింపులో సముచిత స్థానం ఇవ్వని పార్టీలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతామన్నారు. అత్యధికమైన సీట్లు కేటాయింపు చేయమని అడగడం లేదని దామాషా ప్రకారం కేటాయింపు జరగాలని కోరుతున్నామన్నారు. ఇప్పటి వరకు అధికార, ప్రతిపక్ష పార్టీలు సీట్లు కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షుడు జువ్వా శివరాం ప్రసాద్ మాట్లాడుతూ బీసీ నేతల రాజకీయ ఎదుగుదలకు ఏ పార్టీ అవకాశం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలను ఆర్థిక వ్యాపారాలుగా చేస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారంపై ఏ పార్టీ చిత్తశుద్ధి కనపరచడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, జిల్లా న్యాయ సలహాదారుడు అంగలకుదురు నటరాజన్, కార్యదర్శులు మారం రవికుమార్, ఎన్ఎస్పి రాజు తదితరులు పాల్గొన్నారు.

# 50ఏళ్లలో జరగని అభివృద్ధి చేశా

చిన్నగంజాం నుంచి తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు

పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి

కొత్తపాలెం, మున్నంవారిపాలెం, రాజు బంగారుపాలెం నుంచి చేరికలు

చిన్నగంజాం మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి





చిన్నగంజాం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ లోకి వలసల పర్వం జోరందుకుంది. ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో చిన్నగంజాం మండల పరిధిలోని కొత్తపాలెం, మున్నం వారిపాలెం, రాజు బంగారు పాలెం గ్రామాల నుంచి 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీనియర్ నాయకులు కోకి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో చేరారు. కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని మూలగానివారిపాలెం గ్రామానికి చెందిన అక్కల చెన్నారెడ్డి, బక్క వెంకటేశ్వర్ రెడ్డి లతోపాటు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే మున్నంవారిపాలెం గ్రామానికి చెందిన బక్క నరేందర్‌రెడ్డి, బాగిరెడ్డి, కోటిరెడ్డి లతోపాటు 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. రాజుబంగారుపాలెం గ్రామానికి చెందిన అట్ల చిన్న నర్సింహారెడ్డి, అట్ల వెంకటేశ్వర రెడ్డి, అట్ల అంకిరెడ్డిల ఆధ్వర్యంలో 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.

**నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే నా లక్ష్యం: ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే నా లక్ష్యమని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. పర్చూరు నియోజకవర్గంలో 50 ఏళ్లలో జరగని అభివృద్ధిని 5 ఏళ్లలో చేసి చూపించానన్నారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా చిన్నగంజాం ఉందన్నారు. సరైన మౌలిక సదుపాయాలు లేక అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రహదారులు, మంచినీరు డ్రైన్లు ఇండ్లు లేక చదువుకున్న యువతకు ఉపాధి ఉద్యోగాలు లేక తీవ్ర వెనుకబాటుకు గురైందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 50 ఏళ్లలో జరిగిన అభివృద్ధిని ఐదేళ్లలో చేసి చూపించి మళ్లీ ఓటు అడిగానని గుర్తు చేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు సరైన నిర్ణయం తీసుకొని రాష్ట్రానికి బాటలు వేసే చంద్రబాబు వైపు అడుగులు వేయాలన్నారు. ప్రజల కల నెరవేర్చడమే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పాద వీరయ్య, మాజీ జడ్పిటిసి సభ్యురాలు యార్లగడ్డ లక్ష్మి, అసోది సుబ్బారెడ్డి, జాలి రామిరెడ్డి, వాటుపల్లి కొండలు, నక్కల రాఘవ, బత్తుల శ్రీనివాసరావు, కొండ్రగుంట శ్రీహరి, రామాంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పశ్చిమాన తెదేపాకే జేజేలు

**మొదటి పేజీ తరువాయి** సందర్భంగా వారికీ టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరం గా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేనల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని పొదల కొండపల్లె పంచాయతీలో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీ తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన చేరెడ్డి వెంకట రామిరెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ అవుల రాజగోపాల్, వార్డు మెంబర్లు పందనబోయిన లక్ష్మి, పీక్కిలి రంగయ్య, దండు ఆశీర్వాదమ్మ, శనివారపు మోహన్ రెడ్డి, చేరెడ్డి వెంకట లక్ష్మమ్మ, సచివాలయ కన్వీనర్ యంబాడీ కావేరి, ముత్యాల మల్లిఖార్జున, కాలువ భాస్కర్, ముత్యాల పాపయ్య, దండు రంగయ్య, ముత్యాల లక్ష్మయ్య, ఆగేపోగు మాధయ్య, కొండేపోగు ప్రసంగి, అంగసముద్రం కృష్ణ, కొమ్ముమూరి చంటి, కాలువ దావీదు, దండు రంగస్వామి, గుర్రం జగన్, ఆగేపోగు రామయ్య, యంబాడి రోషయ్య, మర్రి రవి, చేరెడ్డి బయ్యపురెడ్డి, షేక్ బాషా, శనివారం తిరుపతి రెడ్డి, హరినాథరెడ్డి, చేరెడ్డి ప్రతాప్ రెడ్డి, కొత్తగడప నర్సిరెడ్డి, నంద్యాల ఖాసీం, నంద్యాల రమణ, కటారు పోలయ్య, కటారు బాలనరసింహులు, మీనిగే నరసింహులు, కాకాని వెంకట సుబ్బయ్య, ఉలగంటి సుబ్బారెడ్డి, ముత్యాల పుల్లయ్య, పసుపుల ఆనంద్, వైజా వెంకట రెడ్డి, దప్పిలి రామిరెడ్డి, పోకా సుధాకర్, శనివారపు నిరంజన్ రెడ్డి, దండు రంగయ్య, యంబాడీ రమణయ్య, పందనబోయిన నారాయణ, కొత్తగడప నరసింహారెడ్డి, కుర్రా రమణ, కొప్పనాతుల రాజయ్య, వెంకటేశ్వర్లు, తాటిచర్ల వెంకటేశ్వర్లు, కొప్పునాతుల పోలయ్య, సుంకరి వెంకటేశ్వర్లు, కొప్పునాతుల రామరాజు, సమాధుల స్వామిరంగయ్య, పోటు నాగయ్య, సమాధుల ఆది రంగయ్య, నుసి గోపాల్ రెడ్డి, పిడతల రంగనాయకులు, శనివారపు సుబ్బారెడ్డి, మోహన్ రెడ్డి, నల్లబోతుల రాజేష్, కొత్తకోట పెద్దిరాజు, కొమ్మిరెడ్డి చిన్న రంగస్వామి రెడ్డి, మరియు నియోజకవర్గ పరిశీలకులు ఇరగంరెడ్డి సుధాకర్ రెడ్డి మండల టీడీపీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అరాచక పాలన అంతం ఖాయం



**మొదటి పేజీ తరువాయి** ప్రారంభించి, విజయ దుందుభి మోగించాయి. అదే సెంటిమెంట్‌తో 2024లో గుంటూరు గడ్డపై నుంచి కూటమి శంఖారావం పూరించనుంది. ప్రధాని నరేంద్ర మోడీ, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్ హాజరుకాబోతున్న సభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో యువనేత లోకేష్ నేతృత్వాన మూడు పార్టీల ముఖ్యనేతలు వివిధ కమిటీలతో భేటీ అనంతరం సభ ఏర్పాట్ల గురించి చర్చించారు. సభాస్థలాన్ని టిడిపి, జనసేన, బీజేపి ముఖ్యనేతలతో కలిసి యువనేత లోకేష్ పరిశీలించారు. 200 ఎకరాల సువిశాల ప్రాంగణంలో నిర్వహించే ఈ భారీ బహిరంగసభకు వచ్చే లక్షలాది ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీ నారాయణ, ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనందబాబు, జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, బీజేపీ నేతలు పాతూరి నాగభూషణం, యడ్లపాటి రఘునాథ్ బాబు, వల్లూరి జయప్రకాష్, లంకా దినకర్, శ్రీమన్నారాయణ, జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివశ్రీనివాస్, ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, గాదె వెంకటేశ్వరరావు, జనసేన ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, టిడిపి సీనియర్ నాయకులు జివి ఆంజనేయులు, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, రామరాజు, పెందుర్తి వెంకటేష్, సత్యనారాయణరాజు, మూడు పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, టిడిపి జాతీయఅధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం, ఎమ్మెల్యే మంతెన రామరాజు, బిజెపి సీనియర్ నేత పాతూరి నాగభూషణం, ఉండి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త జుత్తుగ నాగరాజు, జనసేన రాష్ట్రకార్యదర్శి కూడపాటి శివధర్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా నేతలు ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, గిద్దలూరు మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు బిఎన్ విజయ్‌కుమార్, మార్కాపూరం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, యర్రగొండపాలెం ఇంచార్జి ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్‌చార్జ్ గోరంట్ల రవికుమార్, యువ నాయకులు దామచర్ల సత్య, ఒంగోలు జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, చీరాల ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య, కందుకూరు ఇంచార్జి ఇంటూరి నాగేశ్వర్‌రావు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఏపి నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్ ఫెడరేషన్ చైర్మన్‌గా తన్నీరు రమేష్ బాబు ఎన్నిక



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సంతపేట పశు సంవర్ధక శాఖ ఆవరణలో ఉత్కంఠ భరితంగా జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్ నాన్, గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్ ఫెడరేషన్, మూడు సంఘాల అనుబంధం (వి.ఏ.ఎల్.ఎస్.ఏ., జె.వి.ఓ, వి.ఎల్.ఓ.) ఎన్నికలలో ప్రకాశం జిల్లా ఛైర్మెన్‌గా తన్నీరు వి.రమేష్ బాబు ఎన్నికైయ్యారు.

ఆంధ్రప్రదేశ్ నాన్-గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్ ఫెడరేషన్ ఛైర్మెన్‌గా తన్నీరు వి. రమేష్ బాబు, కో-చైర్మన్ కె. శంకరరావు, వైస్ ఛైర్మెన్‌గా కె. రాజేశ్వరి, ఖాజా మొజాహిద్, యం. రంగనాధ్, సెక్రటరీగా డి. కృష్ణాంజనేయులు, జాయింట్ సెక్రటరీగా యం. కోటేశ్వరరావు, పి. రవిచంద్ర కుమార్, బి.చరణ్ కుమార్, కె. కుమారి, టి. శ్యామలా కుమారి, ట్రెజరరుగా బి. ప్రభావతి ఎన్నికైయ్యారు.

# అధికారుల బరితెగింపు



సూర్యప్రతినిధి, ఒంగోలు: ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అధికారులు వారధులుగా ఉండి సంక్షేమ, అభివృద్ధి పథకాలు గురించి ప్రజలకు తెలియజేసి అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించాల్సి ఉంది. దీనికి విరుద్ధంగా ముండ్లమూరు ఐ.కె.పి అధికారులు వైకాపా కార్యకర్తలు మాదిరిగా వ్యవహరిస్తూ ఆ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కార్యాలయంలోనే సమావేశం నిర్వహించారు. ఐ.కె.పి దర్శి ఏరియా కోఆర్డినేటర్ వసుంధరాదేవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మండలంలో 48మంది వి.ఓ.ఎలు ఉండగా ప్రస్తుతం 45 మంది పని చేస్తున్నారు. ఈ సమావేశంలో ఎ.పి.యం హనుమంత రావు, సి.సిలు పాల్గొని దర్శి వైకాపా ఇంచార్జ్‌ని గెలిపించాలని అధికారులు కోరినట్టు విశ్వసనీయ సమాచారం. వి.ఓ.ఎలే కాకుండా తమ పరిధిలోని డ్వాక్రా సంఘాలలోని సభ్యులతో కూడా ఓట్లు వేయించాలని కోరారు. ప్రభుత్వ అధికారులై ఉండి ఈవిధంగా ప్రచారం చేయటం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏకంగా కార్యాలయం తలుపులు, కిటికీలు వేసుకొని సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన విఓఎలకు కానుకలు అందచేశారు. 3 వేలు విలువ చేసే డిన్నర్ సెట్‌ను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ తమ పరిధిలోని డ్వాక్రా గ్రూపు మహిళలతో మాట్లాడి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురుంచి వివరించాలని అధికారులు కోరారు. సమావేశం నకు రాని వి.ఓ.ఎల గిఫ్టలను ఎ.పి.ఎం తన గదిలో భద్రపరిచారు. అధికారులు తీరుపై ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. అధికారులు వైకాపా కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. బహిరంగంగా జరుగుతున్న ఈ తంతుపై జిల్లా కలెక్టర్ ఏ మేరకు స్పందిస్తారు.. ఏ చర్యలు తీసుకుంటారో అని ఎదురుచూస్తున్నారు.

# ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన వేగేశన



బాపట్ల పట్టణం, జిబిసి రోడ్డు లోని ఇన్కమ్ టాక్స్ ఆఫీస్ ప్రక్కన మందపాటి ఆంధ్రేయ ఫ్రైడ్ వింగ్స్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తాత జయప్రకాశ్ నారాయణ, తానికొండ దయబాబు, గోలపల శ్రీను,ముక్కాముల శివ, తోట నారాయణ,ఫరిది మస్తాన్, కర్పూరపు రామారావు, విన్నకోటవీరయ్య నాయుడు, పరిస 8రమేష్, కావూరి శ్రీనివాసరెడ్డి, తాత చినబాబు, కొల్లూరి వెంకట రావు, సూరగాని శేఖర్, విజయ్ కుమార్, గేరా చార్లెస్, శంకర్ రెడ్డి, కిషోర్ రెడ్డి,సురేష్, వంశీ, షాలేం,పల్లం సరోజనీ, హైమవతి,సబ్బినేని శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.


## మునిసిపల్ పరిపాలనా విభాగము
ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్ నెం.

1560/2023-24 నుండి 1622/2023-24 వరకు తేది : 13-03-2024

1. మొత్తం పనుల సంఖ్య : 63
2. మొత్తం పనుల అంచనా విలువ : రూ. 594.67 లక్షలు
3. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు ప్రారంభ తేది : 14-03-2024 సాయంత్రం 4.00 గం. నుండి
4. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు చివరి తేది : 28-03-2024 సాయంత్రం 4.00 గం. వరకు
5. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో ఆన్‌లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయము : 28-03-2024 సాయంత్రం 4.15 గం.ల వరకు
6. ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము : 28-03-2024 సాయంత్రం 4.30 గం.లకు

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా
www.eprocurement.gov.in

వివరములకు : 98499 06599

సం// కమీషనర్
ఒంగోలు నగరపాలక సంస్థ

## ఘనంగా తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్: కవిత్వమయినా బోధనలయినా గ్రామీణ స్థాయి ప్రజల మనస్సుల్లో సుస్థిరమైనప్పుడే చరిత్రలో నిలిచిపోతాయని ఈకోవకు చెందినదే శ్రీ మొల్లమాంబ అని బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ టి పి విఠలేశ్వర్ అభిప్రాయపడ్డారు. విలువలతో కూడిన కవిత్వాన్ని సమాజానికి అందించడం ఆమె ప్రత్యేకత, సొంతం అన్నారు. బుధవారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో శ్రీ మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ మొల్లమాంబ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ రామాయణంను వివిధ భాషలలో ఎందరో రచించారన్నారు వాల్మీకీ లాంటి మహనీయులు రచించిన రామాయణం గ్రంథాలను ఆధారం చేసుకుని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే తెలుగు బాషలో మొల్ల రామాయణం రాయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ ఐ షేక్.మౌలుద్దీన్, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ కుమ్మర మొల్ల విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం,మేజర్‌న్యూస్: తొలి తెలుగు మహిళా కవయిత్రి శ్రీ శ్రీ శ్రీ కుమ్మర మొల్ల జయంతిని పురస్కరించుకొని కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మార్కాపురం లో నిర్మిస్తున్న విగ్రహ భూమి పూజ మహోత్సవ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు పాల్గొన్నారు.బుధవారం మార్కాపురం లో తర్లుపాడు రోడ్డులోని హెచ్డిఎఫ్సి బ్యాంకు సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ కుమ్మర మొల్ల జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే అన్నా పాల్గొన్నారు. ముందుగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా ను ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ నాయకులు, కుమ్మరి శాలివాహన సంఘం కమిటీ సభ్యులు, నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పట్టాలను పంపిణీ చేసిన కౌన్సిలర్ నాసరి సుభాషిణి, భర్త



గిద్దలూరు,మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలోని 14 వ వార్డుకు చెందిన కౌన్సిలర్ నాసరి సుభాషిణి భర్త నాసరి శ్రీనివాసులు మరియు 13 వ వార్డు కౌన్సిలర్ మానం బాలిరెడ్డి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక అర్బన్ కాలనీ సచివాలయంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన పేదలందరికీ ఇళ్లను కేటాయిం చాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్లానింగ్ సెక్రెటరీ అరుణ్ కుమార్ గారు , వెల్ఫేర్ సెక్రెటరీ కోటా నాయక్ మరి యు డిజిటల్ అసిస్టెంట్ వెంకటేష్ మరియు వాలం టీర్స్ పాల్గొన్నారు. స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొదుపు సంఘాల మహిళల ఆర్థిక పరిపుష్టికి సీఎం జగన్ కృషి



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: పొదుపు సంఘాల మహిళల ఆర్థిక పరిపుష్టికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేయూత పథకం ద్వారా మహిళలకు తోడ్పాటు అందిస్తున్నారని వేమూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. బుధవారం వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో చేయూత లబ్ధిదారులకు చెక్కు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాలు నిండిన పేద, మధ్యతరగతి మహిళలకు చేయూత పథకం ద్వారా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతి వృత్తులు, ఉపాధి కల్పన యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకుగాను చేయూత పథకం ద్వారా ఆర్థికంగా తోడ్పాటునిస్తున్నారని గుర్తు చేశారు.ఎంతోమంది మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగవ విడత చేయూత పథకం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో తిరిగి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని,మహిళలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ చొప్పర కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక పరిపుష్టికి చేయూతనిస్తుందని తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలను ఆర్థికంగా బలపరుచు కోవాలని సూచించారు. కార్యక్రమంలో వేమూరు, భట్టిప్రోలు కొల్లూరు మండ లాల జడ్పీటీసీలు గాజుల హేమలత, తిరువీధుల ఉదయ భాస్కరి,చొప్పర సుబ్బారావు,వేమూరు,చుండూరు, భట్టిప్రోలు,కొల్లూరు మండలాల ఎంపీపీలు యల్లమాటి మోహనరావు, జాలా దిరూబెన్, దావూరి వెంకటల లితమ ల్లేశ్వర రావు,నాంచారమ్మ,మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉప్పు శిరీష,వేమూరు సర్పంచ్ సజ్జ శ్రీలక్ష్మి తిరుపతమ్మ, వైసిపి ఇంచార్జ్ అశోక్ బాబు సతీమణి శ్రీలక్ష్మి, వేమూరు రేపల్లె ఏరియా కోఆర్డినేటర్లు, ఐదు మండలాల ఏపీఎంలు,సీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరికల పద్మారావు, అప్పిరెడ్డి, కొండా శివప్రసాద్ రెడ్డి, బొల్లిముంత ఏడుకొం డలు,దాది సుబ్బారావు,దాసరి ముత్త య్య, వే మూరు పి ఎ సి య ఎస్ చైర్ పర్సన్ గాజుల భాను ప్రకాష్, దున్న మేరేష్ బాబు, గోపాలం రాము, కొల్లూరు మండల వైస్ ఎంపీపీలు మురాల రాంబాబు,షేక్ బాజీ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి: దద్దాల



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నాడు వెలిగండ్ల మండలం వాలంటరీలతో ఆత్మీయ సమ్మేళనం ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేర్చే వారదులు వాలంటరీలు అని అన్నారు వాలంటీర్లు ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా ప్రతి ఒక్కరిని లబ్ధిదారులుగా చేర్చి సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి ఎంపీపీ రమణ లక్ష్మీ తిరుపతమ్మ, మాజీ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి సర్పంచ్ తాత పూడి సురేష్ వైసీపీ కనిగిరి నియోజకవర్గం ఎస్సీ నాయకులు వెంకటరత్నం, వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు నాగూర్ యాదవ్,సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ అంకిరెడ్డి, సీనియర్ నాయకులు దేవ సహాయం వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్స్ ఆత్మీయ సమావేశం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలో బుధవారం ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మార్చి 13వ తేదీన ల్యాబ్ టెక్నీషియన్స్ డే పురస్కరించుకొని ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించినట్లుగా యూనియన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ ఆదినారాయణను మిగతా సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ డే ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మరియు జూనియర్ ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## చందోలు గ్రామం వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక



పిట్టలవానిపాలెంమేజర్ న్యూస్:మండలంలోని చందోలు గ్రామానికి చెందిన మాజీ వైసిపీ చందోలు గ్రామకమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ 24మంది వైసిపీ కార్యకర్తలతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాశ్ నారాయణ,మండల పార్టీ అధ్యక్షులు ఎమ్ డి అఫ్జల్, ఖాసీం,శ్రీధర్ వర్మ, గోలపల శ్రీను, అన్వర్, సలీం, సైదా, అమిర, సాగర్, ఫెడ్రిక్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారుఅబ్దుల్ రహీం,మహమ్మద్ ఇబ్రహీం, షేక్ అబ్దుల్, మహమ్మద్ బేగ్, కరిముల్లా, షాహిద్, షేక్ ఖాజావలి, సయ్యద్ కరిముల్లా, సయ్యద్ జాన్ సైదా, షేక్ కా షిప్, షేక్ కరిముల్లా, షేక్ మెహర్ నిషా, షేక్ హసీనా, షేక్ మోబీనా, షేక్ సమీరా, షేక్ రహిమాబి, షేక్ సంషాద్, షేక్ నజీరిన్, షేక్ షకీల, అమీరన్నిసా, షకీలా బేగం, షేక్ రేష్మ, షేక్ రతీపునిస, షేక్ మస్తానీ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కో ఆప్షన్ సభ్యులు ,మాజీ ఎంపీటీసీలకు సన్మానం



కర్లపాలెం,మేజర్‌న్యూస్: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ సలీమూన్, షేక్ హస్సన్ బాష కర్లపాలెం పంచాయతీ మాజీ ఎంపీటీసీ లు బెజ్జం వెంకటేశ్వర్లు షేక్ బాజి ,అంగలకుదురు ప్రకాశరావు, కట్టా సుజాత లకు ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారికి శాలవాలు ,పూలమాలలతో ఘనంగా సన్మానించి స్వీట్స్ అందజేశారు వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో షేక్ హబీబ్ ,పఠాన్ నాగూర్ ఖాన్ ,షేక్ జిలాని, పఠాన్ కరిముల్లా ఖాన్ ,షేక్ గౌస్ ,షేక్ రషీద్ ,సయ్యద్ రఫి , వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.

# మంత్రి నాగార్జున నిర్లక్ష్యంతో నాలుగు బీ.సీ కమ్యూనిటీ భవనాలు రద్దు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గంలో పట్టణంగా గుర్తించబడి, మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామం లో, స్థానిక శాసనసభ్యులు మేరుగ నాగార్జున నిర్లక్ష్యం కారణంగా వెనుకబడిన వర్గాలకు రూ 32 లక్షలతో మంజూరు కాబడిన నాలుగు కమ్యూనిటీ భవనాలు రద్దు కాబడ్డాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు.బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించి- సంతనూతలపాడుకు పరారయ్యారా మంత్రివర్యా అని ఆయన ఎద్దేవా చేశారు. భట్టిప్రోలు గ్రామంలోని గురవాయి భావి వద్ద యాదవ రాజుల ఉపయోగార్థము రూ 8 లక్షలు,బట్టువారి రామమందిరం వద్ద పద్మశాలీయు ల ఉపయోగార్థం రూ 8 లక్షలు,మెయిన్ బస్టాండ్ సమీపంలోని అల్లూరు కాలువ కట్టపై గౌడ సంఘం ఉపయోగార్థం రూ 8 లక్షలు, అద్దేపల్లి రజక కాలనీలో రూ 8 లక్షలతో వెరసి రూ 32 లక్షలు నిధులను అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉత్తర్వుల సంఖ్య జి.వో.ఆర్.టి నెం183,తేది 2018 సెప్టెంబర్11 ద్వారా అప్పటి మంత్రి నక్కా ఆనందబాబు నిధులు మంజూరు చేయించారని సాయిబాబా తెలిపారు. 2019 సాధారణ ఎన్నికలకు ముందు సాంకేతిక కారణాల దృష్ట్యా కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు పెండింగ్ పడ్డాయని,అనంతరం ప్రభుత్వం మారినందున సదరు నాలుగు కమ్యూనిటీ భవనాల నిర్మాణ పనుల పట్ల వేమూరు శాసనసభ్యులు,మేరుగ నాగార్జున శ్రద్ధ చూపని కారణంగా,గత ఐదు సంవత్సరాలుగా ఈ 4 వెనకబడిన కులాలకు రూ 32 లక్షలతో మంజూరు కాబడిన కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు ఆగిపోయాయని, అధికార పార్టీ నాయకులు ఎవరూ పట్టించుకోని కారణంగా సదరు కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు దాదాపు రద్దు కావచ్చునని సాయిబాబా తెలిపారు. స్థానిక శాసనస భ్యులు, మంత్రివర్యులు మేరుగ నాగార్జున నిర్లక్ష్య కారణంగా భట్టిప్రోలు గ్రామంలోని యాదవ,పద్మశాలి, గౌడ,రజక కులాలకు మంజూరు కాబడిన కమ్యూనిటీ భవనాలు రద్దు కానున్నాయని ఆయా వర్గాలకు ద్రోహం చేసిన వారెవరో ప్రజలు తెలుసుకోవాలని సాయిబాబా కోరారు.

## చిరుధాన్యాలతో రక్తహీనత దూరం



కర్లపాలెం,మేజర్‌న్యూస్: చిరుధాన్యాలు వాడకం వల్ల గర్భవతులు ,బాలింతలలో రక్తహీనతను అరికట్టవచ్చని ఐసీడీస్ సూపర్వైజర్ ఎం.నాగమేల్లేశ్వరి అన్నారు. కర్లపాలెం మండలం పేరలి పడమర గొల్లపాలెంలో పోషకాహార పక్షోత్సవాలు బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా చిరుధాన్యాలతో వంటల పోటీలు నిర్వహించారు. చిరుధాన్యాల ఆవశ్యకత , ఆకుకూరల బలవర్ధత గురించి తెలియజేశారు.వంటల పోటీలు అత్త -కోడళ్ల మధ్య నిర్వహించి వారిని అభినందించారు. పోషక విలువలు కల్గిన ఆహారం గురించి తెలియజేస్తు ర్యాలీ నిర్వహించారు. గృహ సందర్శన చేసి గర్భవతుల కు. తీసుకోవసిన పోషకాహారం గురించి,వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం ప్రియాంక, మహిళా పోలీస్ -హేమ, ఆశా వర్కర్స్,అంగన్వాడీ కారకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట బహిరంగ సభ కు పరిశీలకులుగా శాసనాల



మార్కాపురం,మేజర్‌న్యూస్: ఈనెల 17న చిలకలూరిపేటలో జరిగే టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి బహిరంగ సభకు దర్శి నియోజకవర్గ పరిశీలకునిగా ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం నియామకం అయ్యారు చిలకలూరిపేట సభ విజయవంతం చేసేందుకు దర్శి నియోజకవర్గ నాయకులతో సమావేశము ఏర్పాటు చేసి కార్యకర్తలను చిలకలూరిపేటకు తరలిస్తామని శాసనాల తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పంచాయతీకి చెందిన బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అనారోగ్యం కారణంగా ఇటీవల సర్జరీ చేయించుకోన్నారు.ఆయనకు మంజూరైన సి ఎం రిలీఫ్ ఫండ్ 32000 రూపాయల చెక్కును శాసన సభ్యులు కోన రఘుపతి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాలేంటర్ మహముద్దీన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్ పంపిణీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఏవివి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్ పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంతో పాటు హిందూ కళాశాల అధ్యాపకులు నందనవనం శ్రీనివాసరావు కి ప్రసంగ సార్వభౌమ బిరుదు ప్రధాన కార్యక్రమం, సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నందనం శ్రీనివాసరావు విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ గురు శిష్య సంబంధం యొక్క గొప్పతనం, పిల్లలు నేర్చుకోవలసిన నైతిక విలువలను గురించి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ప్రసాద్, పురం సత్యవతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజధాని లేని రాష్ట్రంగా చేసిన ఘనత జగన్ కే దక్కుతుంది

**-ఎం ఆర్ కె మూర్తి**



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేని రాష్ట్రంగా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంది అని క్లస్టర్ ఇంచార్జ్ ఎం ఆర్ కె మూర్తి అన్నారు. బుధవారం రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం చెరుకుపల్లి ఆదర్శ్ కాలనీ కస్తూరి వారి పేట గ్రామాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం ఆర్ కె మూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని రంగాల వారిని ఇబ్బంది పెట్టారన్నారు. బటన్ నొక్కటం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. రోడ్లు అధ్వానంగా తయారయ్యారు అన్నారు. మూడు రాజధానుల పేరుతో ఐదు సంవత్సరాలు కాలం గడిపేస్తారు అన్నారు. చదువుకునే విద్యార్థులకు ఆంధ్ర రాష్ట్ర రాజధాని ఎక్కడ అంటే చెప్పలేని పరిస్థితిలో నేడు జగన్ ప్రభుత్వం ఉందన్నారు. అనంతరం కస్తూరి వారి పేట లో జనసేన తెదేపా ఉమ్మడి మేనిఫెస్టో లోని ఆరు పథకాల గురించి వివరించే కరపత్రాలను ఇంటింటికి తిరుగుతూ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మల్లాది రామకృష్ణ,దివి రాంబాబు, నాగుల పున్నారావు, కందుల వెంకటేశ్వరావు, సొంటి కోటయ్య, సొంటి సుబ్బయ్య, బెల్లంకొండ శ్రీనివాసరావు, ఏనుగుల కోటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, ఈ ఊరి దుర్గాప్రసాద్, మండవ తాతాజీ, గాదే సాంబశివరావు, పేరం ఉమామహేశ్వరా వు వీరంకి వెంకట శివ చుక్క కోటయ్య వేము సోమయ్య, వేము రాజేష్, తాతా సీతయ్య, ఈ ఊరి కృష్ణారావు, వేము మోహన్ బాబు, ఈ ఊరు దుర్గాప్రసాద్, కాటూరి శ్రీహరి, లచ్చి వెంకటేష్, వీరంకి రమేష్, దేవరకొండ వెంకట్రావు, దాసరి రమణ మాస్టర్, పి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఆదర్శ వేదిక సేవలు అభినందనీయం



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి సంవత్సరం 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి సురేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్ ఎస్ ఎస్ పాఠశాల, మండల పరిధిలోని పేటేరు హైస్కూల్లో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థి విద్యార్థులకు పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం పరీక్ష సామాగ్రి కాకుండా అనేకమైన సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో మంచి పేరుందిన సంస్థగా పట్టణ ఆదర్శ వేదిక నిలబడిందని ఆయన కొనియాడారు. పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి విద్యారంగంలో విద్యార్థుల ప్రోత్సహించడానికి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. అంతేకాకుండా దాతల సహకారంతో వృద్ధులకు దుప్పట్లు బిస్కెట్ ప్యాకెట్స్ కూడా అందజేస్తున్నామని ఇంకా రానున్న కాలంలో ఆదర్శ వేదిక విస్తృత కార్యక్రమాలు చేపడతానికి సిద్ధపడుతున్నామని సేవా గుణం కలిగిన ఎవరైనా దాతలు ఉంటే తమ సంస్థను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ వేదిక నాయకులు మోహనరావు, సాయి కృష్ణమాచార్యులు, నటరాజ్, రాంబాబు, సుందర రావు, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష సామాగ్రిని పంపిణీ చేసిన డాక్టర్ మొర్రి.పిచ్చయ్య



గిద్దలూరు,మేజర్‌న్యూస్: గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పాదిలికొండ పల్లెలో 10.వ తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థులకు అవసరమైన పరీక్ష సామాగ్రిని యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధులను నుంచి ఖర్చు చేసి బుధవారం పంపిణీ చేశారు. 10.వ తరగతి వీడ్కోలు సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి అధ్యక్షత వహించి విద్యార్థులకు పరీక్షలు రాయడంలో మెలకువలు, సూచనలు తెలియజేస్తూ మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు. దాత డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ విధ్యార్థులు లక్ష్యాలను నిర్ణయించుకొని లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. 10.వ తరగతి లో సాధించిన మార్కుల ఆధారంగా కొన్ని కోర్సుల్లో, ఉద్యోగాల్లో వెయిటేజ్ లభిస్తుందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు తమ సబ్జెక్టు వ్రాయటంలో మెలకువలు, సులువుగా మార్కులు ఎలా తెచ్చుకోవాలో విద్యార్థులకు వివరించారు. పాఠశాల విద్యార్థులు తమకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేసిన డాక్టర్ మొర్రి పిచ్చయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి ఇస్తామని ఉపాధ్యాయులు తెలియజేశారు.

# ఎన్నికల పండగ దేశానికి గర్వకారణం అంటూ అవగాహన ర్యాలీ




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చునావ్ క పర్వ్ దేశ్ క గర్వ అంటూ తమ మొదటి ఓటు హక్కును అందరూ సద్వినియోగ పరచుకోవాలి అన్న అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించారు.ఒక ఓటు చరిత్ర గతిని మారుస్తుంది, ఒక ఓటు మన భవిష్యత్తును మారుస్తుంది అని ఆ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్.ఎల్. ఏడుకొండలు తెలిపారు. నా ఒక్క ఓటుతో ఏమవుతుందిలే అన్న నిర్లక్ష్యం వద్దు మీ ఓటే ప్రజాస్వామ్యానికి బలం ఓటు హక్కు వినియోగించుకోకుండా మంచి భవిష్యత్తు గురించి ఎలా ఊహిస్తాం?? అంటూ ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్.విమల బీర విద్యార్థులకు ఓటు యొక్క ప్రాధాన్యత మీద అవగాహన కల్పించారు. ఒక ఓటు దేశ గతిని మారుస్తుందని ప్రజలకు అర్థమయ్యే రీతిలో విద్యార్థిని విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని అవగాహన కల్పించారు. ఓటరు ప్రతిజ్ఞని మరో ఎన్ ఎస్ ఎస్ అధికారి డాక్టర్ బ్లెసీ సాగర్ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీ కళాశాల నుంచి చీలు రోడ్డు వరకు సాగింది. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు ఫణీంద్ర కుమార్ తదితర బోధన,భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టుబడిన కోడెత్రాచు

- విషసర్పాలకు అతనంటే ఒణుకు
- ఎంతటి త్రాచుపామైనా ఆయన ముందు తలవంచాల్సిందే



నగరం, మేజర్‌న్యూస్ : ఎలాంటి క్రూర విషసర్పాలైనా అతని పేరు చెబితే ఒణుకుతూ ఆయన ముందు తలవంచాల్సిందే. ఈ ప్రాంతంలో కొన్ని దశాబ్దాలుగా ఎక్కడ ఎలాంటి పాము కన్పించినా ప్రజలు ఆయన్ని ఆశ్రయించేవారు. ఈ నేపద్యంలో బుధవారం మండల పరిధిలోని పెదపల్లి మంచినీటి చెరువు వద్ద గొర్రెలు మేపుకుంటున్న రైతుకు గోధుమ వన్నె రంగుగల త్రాచుపాము కంటపడింది. ఆలస్యం చేయకుండా అదే గ్రామానికి చెందిన మేకతోటి జార్జికి పాము సంచరిస్తున్న జాడ చెప్పి అక్కడికి తీసుకువచ్చి కోడెత్రాచును పట్టుకునేలా చేశాడు. ఈ సందర్భంగా జార్జి మాట్లాడుతూ తనకు చిన్నప్పటి నుంచి పాములు పట్టుకోవటం అలవాటుగా చేసికొన్నట్లు చెప్పాడు. తనకు పాములంటే ఏమాత్రం భయంలేదని, చుట్టు ప్రక్కల గ్రామస్తులకు ఎక్కడ ఎలాంటి పాము కన్పించినా తనను ఆశ్రయించేవారని చెప్పారు. ఇప్పటికే కొన్ని వందల పాములను పట్టుకున్నానని, పట్టుబడిన పాములను మనుషులు సంచరించని దూరంగా వున్న నిర్జన ప్రదేశానికి తీసుకెళ్ళి వదిలిపెడతానని చెప్పారు. గత కొన్ని దశాబ్దాలుగా పాములు పట్టినందుకు ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా జార్జి అందరికీ తలలో నాలుకగా అతితక్కువ సమయంలోనే సుపరిచితుడయ్యాడు. దూర ప్రాంతాల నుంచి వచ్చినవారు కూడా తనను తీసుకెళ్ళి పాములను పట్టించుకుంటారని ఆయన తన ఆత్మవిశ్వాసంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

# చందోలు జామియ మస్జీద్ కు ఐదు లక్షల విరాళం కోన



పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో ఉన్నటువంటి జామియ మస్జీద్ సామాజిక సాధికార యాత్రలో చందోలు మసీదును సందర్శించిన విజయ్ సాయి రెడ్డి 5 లక్షలు విరాళం ప్రకటించడం జరిగింది. ఆ నిధులు రావడానికి ఆలస్యం అవుతుందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి తన సొంత నిధులు ఐదు లక్షల రూపాయలు చందోలు గ్రామ పెద్దలకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ షేక్ బాజీ, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్అహ్మద్ హుస్సేన్, పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మా మద్దతు ఇంటూరి నాగేశ్వరరావుకే

**- టిడిపికి జైకొట్టిన 12వవార్డు ప్రజలు**

కందుకూరు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కందుకూరు పట్టణంలోని 12వ వార్డు ముత్తరాసుపాలెం ప్రజలు స్పష్టం చేశారు. వైసిపి ప్రలోభాలు,



బెదిరింపులను ఏమాత్రం లెక్కచేయకుండా సైకిల్ గుర్తుకు ఓటు వేస్తామని తెలిపారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా వార్డు పరిధిలోని షాదీఖానా వెనుక వైపు, ముత్తరాసుపాలెం, పోతురాజుమిట్ట ప్రాంతాల్లో కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు సౌజన్య పట్ల అభిమానం చూపుతూ ఘనస్వాగతం పలికారు. జగన్మోహన్ రెడ్డి పాలన ఇంత దుర్మార్గంగా, ఉంటుందనుకోలేదమ్మా, ధరలు, చార్జీలు ఈ రకంగా



పెంచడం ఏంటి, మా పిల్లలు చదువుకొని కూడా ఉద్యోగాలు లేక ఇంటి దగ్గర ఖాళీగా ఉంటున్నారు, ఇసుక కొనాలన్నా ఐదు వేలకు పైన ఖర్చు పెట్టాల్సి వస్తోంది అంటూ వైసీపీ ప్రభుత్వ పనితీరు గురించి మహిళలు శాపనార్థాలు పెట్టారు. ముఖ్యంగా వైసీపీ నేతలు కక్షగట్టి పింఛన్లు తీసివేశారని ముస్లిం మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి చెబుతున్న సంక్షేమ పథకాల్లో సగం కూడా అందడం లేదని సౌజన్య కు చెప్పుకొని బాధపడ్డారు.



రాబోయే ప్రభుత్వంలో ఇంటూరి నాగేశ్వరరావు ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తారని, జగన్మోహన్ రెడ్డి అనే దుష్టుడి పాలన నుంచి విముక్తి కలగాలంటే ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాల్సిన అవసరం ఉందని సౌజన్య కోరారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు మంగపాటి శ్రీనివాసరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ వార్డు మహిళలు, పట్టణ కమిటీ మహిళా నాయకులు, స్థానికులు మోసంగి ప్రసాదు, రుద్రబోయిన రాజు, కృష్ణ, హరి, బి నరేష్ , ఆర్ రాజు, ఆర్ చంద్ర, ఎం కోటేశ్వరరావు, రుద్రబోయిన తారక రామారావు, కె శ్రీను, కె ప్రకాష్ కోటపూరి శ్రీనివాసులు, చెమిడిగుంట రాజశేఖర్, తన్నీరు రాజశేఖర్, సయ్యద్ బాబు, సయ్యద్ వలి బాషా, నక్క భాస్కర్, కోరుకుంట్ల విష్ణువర్ధన్, మేడికొండ రంగారావు, మస్తాన్, షేక్ సలాం, షేక్ మునీర్, షేక్ నాయబ్, షేక్ సలీం ఇతర నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులతో ఎరిక్షన్ బాబు సమావేశం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని మేడపి, ఎండూరివారిపాలెం, గుట్ల ఉమ్మడివరం, అన్న సముద్రంలి గ్రామాల యూనిట్ సమావేశంలో యూనిట్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులతో బాబు



సూపర్ 6 - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం, రాబోయే ఎన్నికలపై భవిష్యత్ ప్రణాళికను టిడిపి నాయకులకు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అలాగే రాబోయే ఎన్నికలపై కార్యాచరణను నాయకులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసమే భాజపా, తెదేపా, జనసేన కలయిక

అద్దంకి, మేజర్ న్యూస్: రాష్ట్ర భవిష్యత్తు కోసమే భాజపా తెదేపా జనసేన పార్టీల ఉమ్మడి కలయిక అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని కామేపల్లి కళ్యాణమండపం నందు క్లస్టర్ 8 పరిధిలోని బూత్ నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బుధవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో



జరగబోయే ఎన్నికలలో నేతలు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఓటును పోలింగ్ బూత్ వరకు తీసుకురావాల్సిన బాధ్యత నేతలపైనే ఉందని అన్నారు. పరిపాలన అంటే ఒక్క సంక్షేమమే కాదని అభివృద్ధి కూడా జరగాలని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని అన్నారు. ఓటు రాష్ట్ర భవిష్యత్తు ను నిర్ణయిస్తుందని రాష్ట్ర భవిష్యత్తు కోసమే మూడు పార్టీల ఉమ్మడి కలయిక జరిగిందన్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేసి దళితుల సాధికారతను దెబ్బతీశారని అన్నారు. నా ఎస్సీలు నా బీసీలు అంటూ కపట ప్రేమను వలకబోస్తున్న జగన్ ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించే దళితులను ఊచకోతకొస్తూ రాక్షసానందం పొందుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక ఎస్సీ కార్పొరేషన్ నుంచి 28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి తీరని అన్యాయం చేశారన్నారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో 6000 మంది దళితులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా 21 మందిని హత్య చేసిన జగన్ ప్రభుత్వం పై జ్యుడీషియల్ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని అధినేత చంద్రబాబు స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు. వైసిపి తప్పుల్ని ప్రశ్నించిన వారిని వేధింపులకు గురి చేయటం తో వైసీపీ పాలన పట్ల అన్ని వర్గాలలో వ్యతిరేకత ఉందన్నారు. వైసీపీని గద్దె దించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే బాధ్యత తెదేపాదేనని దళిత యువకులంతా వైసిపి పాలనలో జరిగిన అన్యాయం పై ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు.చంద్రబాబు పాలనలో డ్వాక్రా మహిళలకు అభయహస్తం పథకం ద్వారా ఆర్థిక చేయూతనిచ్చామని అన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తామని అభయహస్తం పథకాన్ని పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. అటు రాష్ట్రంలోనూ ఇటు నియోజకవర్గంలోనూ వైకాపా నేతలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ తెదేపా సానుభూతిపరుల పింఛన్లు తొలగిస్తామంటూ తమకు వ్యతిరేకంగా మాట్లాడితే కేసు నమోదు చేస్తామంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇలాంటి రాజకీయాలకు ముగింపు అతి దగ్గరలోనే ఉందన్నారు. రెండు దశాబ్దాల తన రాజకీయ చరిత్రలో ఎప్పుడు కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని ఇకముందు పాల్పడనని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలని తర్వాత నియోజకవర్గ ప్రజలంతా నా వాళ్ళని అందులో భాగంగానే తెదేపా హయాంలో పెద్ద ఎత్తున పింఛన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు వైద్యం, రైతాంగానికి జలసిరి బోర్లు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా, సబ్సిడీపై పెద్ద ఎత్తున పనిముట్లు అందించడం జరిగిందన్నారు.

## ఓపెన్ స్కేటింగ్ కాంపిటేషన్ విజేతకు ఎమ్మెల్యే అభినందనలు

అద్దంకి, మేజర్ న్యూస్: కాకినాడలో ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఓపెన్ స్కేటింగ్ కాంపిటీషన్ లో అద్దంకి రోలర్స్ స్కేటింగ్ నుండి వెళ్లిన ప్రజయ్ మెడల్స్ సాధించాడు. రెండు



కేటగిరీలలోనూ ప్రథమ బహుమతిని గెలుపొందిన విద్యార్థి ప్రజయ్ ను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అభినందించారు. విద్యార్థినిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను మంచి కోచింగ్ ఇచ్చిన కోచ్ వెంకీ ని ఎమ్మెల్యే అభినందించారు. ఎమ్మెల్యే తో పాటు నాలుగో వార్డ్ కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ గోపాలకృష్ణ, ధూళిపాళ్ల వెంకటరత్నం, అంజలీదేవి ఉన్నారు.

## రూ.80 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో 80 లక్షల రూపాయలతో చేసిన అభివృద్ధి పనులను బుధవారం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమలపు సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజల సౌకర్యార్థం



బస్టాండ్ లో ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. సింగరాయకొండ బస్టాండ్‌కి రావలసిన కొన్ని ఆర్టీసీ బస్సులు రాకుండా బైపాస్‌న వెళుతున్నాయని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన స్పందిస్తూ ఆర్టీసీ అధికారులకు బైపాస్‌కి వెళ్లే బస్సులను డిపోకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బస్టాండ్ ఆవరణ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని మంత్రిని కోరగా ఆయన స్పందిస్తూ ఆర్టీసీ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ బత్తుల సుప్రజా రెడ్డి, జిల్లా మేనేజర్ డి. శ్రీనివాసరావు, ఎంపీపీ కట్టా శోభారాణి, తాటిపర్తి వనజా, పాలక వర్గ సభ్యులు చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదవాలి

**- టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, సర్పంచ్ పువ్వాడి జయమ్మను సన్మానించిన పాఠశాల సిబ్బంది**

**- ఉత్సాహభరితంగా వీరభద్రాపురం పాఠశాల వార్షికోత్సవం**



పామూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివాలని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, సర్పంచ్ పువ్వాడి జయమ్మ అన్నారు. బుధవారం మండలంలోని వీరభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఉత్సాహ భరితంగా నిర్వహించారు. పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న



టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, సర్పంచ్ పువ్వాడి జయమ్మ మాట్లాడుతూ ప్రతి ఏడాది పాఠశాలలో నిర్వహించే వార్షికోత్సవాలు బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం విశ్వాసాన్ని నింపుతాయన్నారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల సీనియర్ నాయకులు పువ్వాడి రామారావు, గొడుగులూరి కిరణ్, పూనాటి వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం కోటిరెడ్డి, పూనాటి భాస్కర్, మన్నే మాల్యాద్రి, మన్నె చంద్రశేఖర్, పూనాటి చిన్న పుల్లయ్య, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు దర్శి టిడిపి సమావేశం

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గం టిడిపి సమావేశం జరుగుతుందని కార్యాలయం మేనేజర్ కోటి తెలిపారు. దర్శిలోని పార్టీ కార్యాలయం నందు ఈ నెల 17వ తేదీన చిలకలూరిపేటలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో జరుగు భారీ బహిరంగ సభ గురించి దర్శి నియోజకవర్గ సన్నాహక సభ జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి గోరంట్ల రవికుమార్, పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, పాల్గొంటారని తెలిపారు.

# బీసీల ప్రగతి సంకీర్ణ ప్రభుత్వంతోనే సాధ్యం : వేగేశన నరేంద్రవర్మ



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమమును బాపట్ల పట్టణ, బాపట్ల మండలం బీసీ నాయకులు తో నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సంకీర్ణ ప్రభుత్వంలో బీసీలకు 50సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తాం.పెన్షన్లు నెలకు 4వేలకు పెంచుతామన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ ను వైసీపీ ప్రభుత్వం 30శాతం నుండి 24 శాతానికి తగ్గించింది. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చాక 34శాతం రిజర్వేషన్లు పునరుద్ధిస్తామన్నారు. అవినీతి లేకుండా నీతి, నిజాయతితో పనిచేస్తానని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా వున్నా తనని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి ప్రోత్సాహాలు పునరుద్ధిస్తాం.చట్టబద్ధంగా కుల గణన నిర్వహిస్తామన్నారు.చంద్రన్న బీమా రు.10లక్షలతో పునరుద్ధిస్తామన్నారు. జనసేన పార్టీ కో ఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ జనసేన టిడిపి బిజెపి సంకీర్ణ ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు.విద్యా పథకాలు అన్ని పునరుద్దిస్తాం, బీసీ భవనాలు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బీసీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి పాలనలోనే రైతుల ఆనందం: బి.ఎన్.విజయ్‌కుమార్



మద్దిపాడు, మేజర్‌న్యూస్: గుండ్లకమ్మ చెంతనే ఉన్న పంట పొలాలు బీటలు వారతున్నాయని, రైతుల కన్నీరు తుడిచేది టిడిపి పార్టీ అని ఆ పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ అన్నారు. బుధవారం వెల్లంపల్లిలో మద్దిపాడు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను స్థానికులు బి.ఎన్.విజయ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో గత టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వంలో చేసింది ఏమీ లేదన్నారు. నిత్యవసర ధరలు పెరగడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కరెంటు చార్జీలు పెంచి మోత మోగిస్తున్నారని, కాలనీలో సమస్యలు పరిష్కరించే వారే కరు వయ్యారని వారు తెలిపారు. అనంతరం బిఎన్ విజయ్‌కుమార్ మాట్లా డుతూ సంక్షేమ పథకాల ముసుగులో వైసీపీ ప్రభుత్వం నిలువునా దోచు కుంటుందన్నారు. పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు లాక్కుంటు ఉదన్నారు. ఈ సమస్యలన్నీ తొలగిపోవాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించాలని అందుకు ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి సంతనూతలపాటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు. టిడిపి పాలనలోనే అభివృద్ధి అనేది జరుగుతుందని స్పష్టం చేశారు. మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే అది టిడిపితోనే సాధ్యమని సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని చెప్పారు. ఈ సందర్భంగా జయంత్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన అంతం కాబోతుందని, బాధల నుంచి, భయం నుంచి, అవమానాలు నుంచి, దాడుల నుంచి, దోపిడీల నుంచి, ఆక్రమణల నుంచి విముక్తి కలుగుతుందని వైసీపీ ప్రభుత్వాన్ని తీయబెట్టారు. ఈ సందర్భంగా మద్దిపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షులు నున్నా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో స్వేచ్ఛగా ఎవరి అభిప్రాయం వారు తెలియజేయగలిగే రోజులు మళ్లీ వస్తున్నాయని, మనకు మన రాష్ట్రానికి మంచి రోజులు వస్తున్నాయని, రాష్ట్రం అంధకారంలో నుంచి వెలుతురులోకి వస్తుందని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. రేపు జరగబోయే ఎలక్షన్లలో జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్ గారిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అడకా స్వాములు, మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు, ఏఎంసీ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ రంగారావు, వెల్లంపల్లి ఎంపీటీసీ దుర్గాభవాని, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వారు, మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పౌరసత్వ సవరణ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పౌరసత్వ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈరోజు ముస్లిం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఒంగోలు పాత కూరగాయల మార్కెట్ సెంటర్ లోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. మార్చి 11వ తారీఖున కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పౌరసత్వ సవరణ చట్టాన్ని నోటిఫై చేస్తూ ఇది వెంటనే అమలులోకి వస్తుందని ప్రకటించిన నేపథ్యంలో భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా రూపొందించబడిన ఈ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్ బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ముస్లీమేతర శరణార్థులకు పౌరసత్వం కల్పించే ఉద్దేశం తోటి రూపొందించబడ్డ ఈ చట్టం ముస్లింలను ద్వితీయశ్రేణి పౌరులుగా తోసి వేయటానికి తొలిమెట్టుగా తాము భావిస్తున్నామని ఏ నేపథ్యంలోనే భవిష్యత్తు కాలంలో ఎన్ఆర్సి ని పెట్టి ఈ దేశంలో ముస్లింలని తమ పౌరసత్వాన్ని నిరూపించుకోవడానికి ధ్రువీకరణ పత్రాలు అడుగుతారని అది భారత రాజ్యాంగానికి ఘాతమైన విషయం అని సమాన హక్కులు కల్పించే భారత రాజ్యాంగంలో మత ప్రాతిపదికన ఏ చట్టం చెల్లదని ముస్లిం ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సామాజిక హక్కుల వేదిక కన్వీనర్ పఠాన్ కరీముల్లా ఖాన్, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ మైనార్టీ హక్కుల పోరాట సమితి నాయకులు షేక్ ఖాజా, మైనారిటీ నాయకులు సందాని, షేక్ అబ్దుల్ రవుఫ్, గౌరై హుస్సేన్, షర్ఫాని, పటాన్ మసూద్ ఖాన్ ,పఠాన్ అయ్యుబ్ ఖాన్, షేక్ సుభాని, దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## దర్శిలో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దర్శి మేజర్‌న్యూస్: దర్శిలోని జనసేన పార్టీ కార్యాలయంలో 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని దర్శి అద్దంకి రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు గోపి తెలిపారు.

అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గం లోని ప్రతీ గ్రామం నుండి జనసైనికులు, వీర మహిళలు, జనసేన- తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనాలని కోరారు.



## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### టిడిపి గెలుపుకు కష్టపడి పని చేయాలి

### 29వ డివిజన్‌లో వైసిపిని వీడిన నేతలు, కార్యకర్తలు

### పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికిన దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. నగరంలోని 29వ డివిజన్‌కు చెందిన వైసీపీ నాయకులు పసుపులేటి వెంకటేశ్వర్లు, మునగాల రామాంజనేయులు, గౌరిపర్తిభద్రయ్య, కంచర్లపల్లి రామారావు, షేక్. ఇబ్రహీం, పల్లపు సుమంత్, వీర్ల బాలకోటయ్య, సామంతిపూడి శ్రీకాంత్, షేక్. మునాఫ్‌లు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారితో పాటు వచ్చిన 48 మందికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. టిడిపి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొత్తు ధర్మం చూసి ఓర్వలేకనే బాలినేని పిచ్చి వాగుడు వాగుతున్నాడు

### అవసరం తీరాక జగన్ రెడ్డి పట్టించుకోడన్న బాలినేనికి చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత ఉందా?

### డోలా బాల వీరాంజనేయస్వామి

కొండపి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఏర్పడినప్పటి నుంచి జగన్ రెడ్డి నిద్ర లేని రాత్రులు గడుపుతున్నాడు. నిన్నటి వరకు తాడేపల్లి ప్యాలెస్‌లో నిద్ర పోకుండా పబ్జీ ఆడుకున్న జగన్ రెడ్డికి ఇప్పుడు మా కూటమిని చూసి నిద్ర పట్టడం లేదు. రానున్న ఎన్నికల్లో ఓటమి తథ్యమని తెలిసి జగన్ రెడ్డి భజన బృందం మహా కూటమిపై విషం చిమ్ముతొంది. ఏం చేసైనా సరే కూటమిలో చిచ్చు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ అనేది మూసేయడానికి దగ్గరగా ఉన్న దుకాణం. ఆ పార్టీతో పొత్తు పెట్టుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. సొంత పార్టీ నేతలే తాడేపల్లి ప్యాలెస్ గేటు ముందు నుంచొని చివాట్లు పెడుతున్నారు. మా పొత్తు ధర్మాన్ని చూసి ఓర్వలేక బాలినేని శ్రీనివాస్ పిచ్చి వాగుడు వాగుతున్నాడు. అవసరం తీరాక జగన్ పట్టించుకోడని బాలినేని శ్రీనివాసే అన్నాడు. పొత్తులు, ఎత్తులు వేస్తున్నారన్న జిత్తుల మారి నక్క ఏం చేయాలో తెలియక తాడేపల్లిలో నిద్ర పోతోంది. తన అధినేతపై రోజుకో మాట, పూటకో పలుకు పలికిన బాలినేనికి పొత్తులపై మాట్లాడే అర్హత లేదు. వైసీపీ ఎమ్మెల్యేలు, నాయకులు వల్ల ఏం కాదని వారిని దించేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రపునర్నిర్మాణం కోసమే మూడు పార్టీలు పొత్తు పెట్టుకున్నాయని ప్రజలు గమనించారు. కూటమిని ప్రజలు స్వాగతిస్తున్నారు. రాష్ట్రాన్ని అదఃపాతాళానికి తొక్కేసిన జగన్ రెడ్డినే రానున్న ఎన్నికల్లో అదఃపాతాళానికి తొక్కేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

# 17న బొప్పూడి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### టిడిపి, జనసేన, బిజేపి కూటమి సభను చరిత్రలో నిలిచేలా చేయాలి

### ప్రతీ నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో జన సమీకరణ చేపట్టాలి

### ఉమ్మడి ప్రకాశం జిల్లా ఇన్‌చార్జ్‌లు, ముఖ్యనేతలు సమావేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 17వ తేదీన చిలకలూరిపేటలోని బొప్పూడి వద్ద ఏర్పాటు తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు సన్నద్ధం కావాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు, ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలు నిర్ణయించుకున్నారు. బుధవారం సభ భూమి పూజకు హాజరైన నేతలు అనంతరం మార్టూరులోని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయంలో సమావేశం అయ్యారు. సభ ఏర్పాటు, విజయవంతంపై సుధీర్ఘంగా చర్చించారు. టిడిపి, జనసేన, బిజేపి కూటమిగా ఒకే వేదిక పంచుకోనున్న ఈ బహిరంగసభను చరిత్రలో నిలిచేలా విజయవంతం చేసుకోవాలన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ప్రతీ నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో వచ్చేలా ముందస్తు కార్యచరణ చేసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు, అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవి కుమార్, గిద్దలూరు మాజీ శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్, మార్కాపూరం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం ఇంచార్జి ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్‌చార్జ్ గోరంట్ల రవి కుమార్, యువ నాయకులు దామచర్ల సత్య, బాచిన చెంచుగరటయ్య, చీరాల ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య, కందుకూరు ఇంచార్జి ఇంటూరి నాగేశ్వర్‌రావు, తెలుగు దేశం పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## గ్రంధాల గ్రంధాలయాన్ని సందర్శించిన కార్యదర్శి సుబ్బరత్నం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి సుబ్బరత్నం బుధవారం నిజాంపట్నంలోని గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయానికి వచ్చిన వారికి టాయిలెట్స్ మరియు గ్రంథాలయ ముందు భాగానికి ప్రహరీ గోడ నిర్మించాలని గ్రంథాలయ అధికారిని ఎన్ విజయలక్ష్మి ఆమె దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో నిధుల కొరత ఉందని దాతల సహాయం తీసుకుని నిర్మించుకోవాలని ఆమె చెప్పారు. ఈ సందర్భముగా రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆమెకు దృశ్యాలువాలతో సత్కరించారు కమిటీ సభ్యులు ఉన్నారు.

## నమస్తే పథకం కింద 193 లబ్ధిదారులకు కోటి 56 లక్షలు నిధులు విడుదల



బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వ నమస్తే పథకం కింద జిల్లా లోని 193 మంది లబ్ధిదారులకు ఒక కోటి 56 లక్షలు విలువ గల చెక్కులను అందజేసినట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ సి హెచ్ శ్రీధర్ తెలిపారు. బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి సూరజ్ పోర్టల్ ను న్యూఢిల్లీ నుండి ఆవిష్కరించగా, బాపట్ల కలెక్టరేట్లో జిల్లా జాయింట్ కలెక్టర్ సి హెచ్ శ్రీధర్, ఇతర అధికారులతో కలసి వర్చువల్ గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ జాతీయ షెడ్యూల్ కులాల ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, జాతీయ వెనుకబడిన కులాల ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, జాతీయ సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, స్త్రీ నిధి కార్పొరేషన్ ల ద్వారా జిల్లా లోని 193 మంది లబ్ధిదారులకు ఒక కోటి 56 లక్షలు విలువ గల చెక్కులను అందజేసామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి కృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి జె రాజ డిబోరా, ఎస్సీ కార్పొరేషన్ ఈఓ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైయస్సార్ చేయూత చెక్కులు పంపిణీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ చేయూత చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడును. ఉదయం 11.30 గంటలకు పొదిలిలోని శ్రీ మంజునాథ ఫంక్షన్ హాలులో పొదిలి మండలం, కొనకనమిట్ల మండలాలకు చెందిన లబ్ధిదారులకు చేయూత చెక్కులు పంపిణీ చేయు కార్యక్రమంలో పాల్గొననున్నారు. మధ్యాహ్నం 3.00 గంటలకు మార్కాపురంలోని డ్వాక్రా బజారు నందు తర్లుపాడు, మార్కాపురం మండలం, మార్కాపురం మున్సిపాలిటీ మండలాలకు చెందిన లబ్ధిదారులకు చేయూత చెక్కులు పంపిణీ చేయు కార్యక్రమంలో పాల్గొనను న్నారు. నియోజకవర్గ పరిధిలోని వైసీపీ ముఖ్య నాయకులు, పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు, మార్కాపురం మండలం, మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని వైసీపీ ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కో - ఆప్షన్ సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, డైరెక్టర్‌లు, మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు,పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, సభ్యులు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, మండల పార్టీ కన్వీనర్‌లు, కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు, జేసీ ఇంచార్జిలు, సచివాలయ కన్వీనర్‌లు, సోషల్ మీడియా సభ్యులు, గృహ సారథులు, వైసీపీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి: ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మహిళల స్థితి గతులు మెరుగుపడాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ 4వ విడత చేయూత కార్యక్రమంలో ఎమ్మెల్యే బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ పథకాలు ప్రవేశపెట్టారని, 1994లో రూపాయితో ప్రారంభమైన పొదుపు గ్రూపులు 20 లక్షల రూపాయల వరకు బ్యాంకుల నుండి ఋణాలు పొందుతున్నారని తెలిపారు. నియోజక వర్గంలో 98 శాతం రికవరీ అవుతున్నాయని తెలిపారు. 45 ఏళ్లు నిండిన మహిళల శారీరక దారుఢ్యం బలహీనమవుతుందనే విషయాన్ని ఏ వైద్యాధికారిని అడిగిన చెప్తారని అందుకే చేయూత పథకాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని తెలిపారు. సంక్షేమ పథకాల వల్ల రాష్ట్రం అప్పుల పాలు అవుతుందని మాట్లాడిన వారే ఈరోజు అంతకన్నా ఒక రూపాయి ఎక్కువ ఇస్తామని చెప్తున్నారని. మహిళలకు సం పూర్ణ భద్రత కల్పించడం కోసం దిశ చట్టాన్ని ముఖ్యమంత్రి ఏర్పాటు చేశార న్నారు. మండలంలో 3859 అక్కచెల్లె మ్మలకు 7,23,56,000 కోట్ల రూపా యలు ఖాతాలో నేరుగా జమ చేశార న్నారు. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళలు పాలాబి.షేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాయల మస్తానమ్మ, జడ్పిటిసి అరుణ, తహశీల్దార్ ఏ.వి.పి చంద్రారెడ్డి, ఈ.ఓ.ఆర్.డి ఎల్.చెంచమ్మ, సర్పంచ్ నాగలక్ష్మి, ఏ.పి.ఎం నవీన్ పాల్గొన్నారు.

# సహకార సమ్మెఖ్యితో ఇంటింటికి సహకారం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అన్నదాతలకు అండగా ఉండే ఏకైక బ్యాంకు పి.డీ.సి.సి బ్యాంకు అని, రైతులకు తక్కువ వడ్డీకే ఋణాలు అందిస్తున్న బ్యాంకు అని చైర్మన్ వై.యం.ప్రసాద్ రెడ్డి అన్నారు. సహకార సమైఖ్యతతో ఇంటింటికి సహకారం అందిస్తామని చెప్పారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో పి.డీ.సి.సి. బ్యాంకును బుధవారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మూడు బ్యాంకులు ఎర్పాటు చేసినట్లు తెలిపారు.మరో రెండు బ్రాంచ్‌లు ఈస్ట్ గంగ వరం, త్రిపురాంతకంలో ఏప్రిల్‌లో ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు. ఫిక్సడ్ డిపాజిట్‌లపై అన్ని బ్యాంకులు కంటే అధిక వడ్డీ ఇవ్వనున్నట్లు తెలిపారు. విదేశీ విద్య, హౌసింగ్, క్రాప్ లోన్లుకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో బ్యాంకు టర్న్ ఓవర్ 3460కోట్లు ఉందని దానిని 5వేలు కోట్లు టర్న్ ఓవర్ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఈ.ఓ.ఈ కోటి రెడ్డి, నాబార్డ్ డీ.జి.యం రమణ, ముండ్లమూరు, మారెళ్ల, పసుపుగల్లు, సింగన్నపాలెం, యు.యం.పురం, బి.వి.పాలెం సొసైటీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర రెడ్డి, మానం వెంకటరావు, కుమ్మిత వెంకట రెడ్డి, తన్నీరు శ్రీనివాసులు, గాదె నాసరరెడ్డి, చింతల కృష్ణ రెడ్డి, బ్యాంకు మేనేజర్ పార్వతి, సూపర్ వైజారు వెంకటేశ్వర్లు, డైరెక్టర్ జిల్లెలముడి శివయ్య, సి.ఈ.ఓలు వెంకటేశ్వర్లు, కందిమాళ్ళ ఈశ్వర్, శంకర్, నర్సయ్య, బ్రహ్మారెడ్డి, రామాంజనేయులు, వీరపనేని రాంబాబు, బోడపాటి చంద్రమౌళి, బోడపాటి నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## హాల్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సి.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా కంపెనీ ఎం.డి.క్రాంతి కుమార్ 30 లక్షలతో నిర్మిస్తున్న విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ హాల్ నిర్మాణ పనులను కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి బుధవారం పర్యవేక్షించా రు.ఎమ్మెల్యే సహాయ సహకారంతో 2 ఏళ్ల నుంచి కళాశాల విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజన ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందజేస్తున్న అలగాయపాలెం ఆక్వా హేచరీ యాజమాన్యం రాజు,సుబ్బుజీలు కళాశాలను సందర్శించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ హనుమంతరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే,హేచరీ యాజమాన్యాలు అందిస్తున్న సహాయ సహకారాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి: దద్దాల



కనిగిరి, మేజర్‌న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత వాలంటీర్ల పై ఉన్నదని వైసీపి కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కనిగిరి మండలం వాలంటరీలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేర్చే వారధులు వాలంటరీలు అని అన్నారు. వాలంటీర్లు ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా ప్రతి ఒక్కరిని లబ్ధిదారులుగా చేర్చి సంక్షేమ పథకాలు అందించాలని తెలిపారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జడ్పిటిసి సభ్యులు మడతల కస్తూరి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎస్.మోహన్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు కాసుల గురవయ్య, సర్పంచ్ గోవిందరెడ్డి, నాగార్జున రెడ్డి, వైసిపి నాయకులు దాదిరెడ్డి మాలకొండారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యంపై దాడులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీమకుర్తి సెక్షన్ నందు విజిలెన్సు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కట్ట వెంకటేశ్వర్లు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్.అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో మొత్తం 39 బృందాలుగా ఏర్పడి 3250 సర్వీస్‌లపై తనిఖీ చేయడం జరిగింది. ఈ సర్వీసులలో 7 సర్వీసులు నేరుగా కరెంటీ వాడు చున్నారు. ఒక సర్వీసు మీటరే బైపాస్ చేసి వాడు తున్నారు. 73 సర్వీస్ అదనపు లోడు వాడు చున్నవిగా గుర్తించి వీటిపై సుమారుగా 4,57, 500 అపరాధ రుసుముతో విధించుట జరిగింది. ఈ కార్యక్రమంలో చీమకుర్తి డిఇఇ వెంకటకృష్ణారెడ్డి, దర్శి డిఇఇ పిచ్చయ్య, దర్శి డివిజన్‌లోని అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారని చీమకుర్తి విద్యుత్ శాఖ ఇంజనీర్ వి.శ్రీనివాసరావు తెలిపారు.

## జగనన్నతోనే అభివృద్ధి

- ఎన్నికల ప్రచారంలో బూచేపల్లి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి వైకా పాతోనే సాధ్యం అని జగనన్న ముఖ్య మంత్రిని చేయటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. దర్శిలోని 20వార్డు లో బుధవారం మాజీ ఎమెల్యే, నియోజ కవర్గం ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, జడ్‌పి ఛైర్‌పర్సన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ సారధి జగనన్న అని ప్రజలు ఆయన తోనే ఉన్నారని అన్నారు. జడ్‌పి ఛైర్‌పర్సన్ బూ చేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మహి ళలు ఆర్థిక పురోగతికి జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా ఋణ మాఫీ చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయంలో మొల్ల జయంతి వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు తొలి తెలుగు మహిళా కవయిత్రి కుమ్మర మొల్ల జయంతి కార్యక్రమం సందర్భంగా వారి చిత్ర పటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, ఉపగ్రందపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 2017లో భారత ప్రభుత్వం మొల్ల జ్ఞాపకార్థం తపాలా బిళ్ల విడుదల చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, జి.శాంసన్, టి.కృష్ణవేణి, యస్.అనిల్ బాబు, వై.మృదుల్ కుమా ర్, పి.పేరయ్య, విశ్రాంత డిప్యూటీ కలెక్ట ర్, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# కరణంచే ఆరోగ్య శ్రీ క్యాబిన్ ప్రారంభం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి అమ్మ కంటి హాస్పటల్‌లో ఆరోగ్య శ్రీ క్యాబిన్‌ను ప్రారంభించారు. స్థానిక మసీదు సెంటర్ సమీపంలో ఉన్న అమ్మ కంటి ఆసుపత్రిలో బుధవారం కరణం బలరాం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబుతో కలిసి ఆరోగ్య శ్రీ క్యాబిన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వరికూటి అమృతపాణి మాట్లాడుతూ హాస్పటల్ ప్రారంభించి నప్పటి నుంచి పేదలకు ఉచిత వైద్య సేవలు అందజేస్తూ, ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడాచేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్‌బాబు, డాక్టర్ బాబురావు, మల్లెల లలితా రాజశేఖర్, శిఖా సురేష్, చీమకుర్తి బాలకృష్ణ, సల్లూరి అనిల్, బత్తుల అనిల్, కంపా అనిల్, కలవకూరి యానాదిరావు, షేక్ కబీర్, చిలుకోటిశ్రీనివాసరావు, షేక్ మొహమ్మద్, వాసిమల్ల బ్రదర్సు, అనిల్, జంగా ప్రేమ్‌కుమార్, తలకాలయ సుధీర్, గోసాల అశోక్ తదితర వైసీపా నాయకులున్నారు.



# ప్రధాని మోదీ సభను జయప్రదం చేయండి

మార్కాపురం, మేజర్ న్యూస్: ఈనెల 17న ఉమ్మడి గుంటూరు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడి గ్రామం నందు ఎన్డీఏ కూటమి నేతృత్వంలో జరగనున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగసభను జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఏపీలో జరిగే మొట్టమొదటి మోదీ సభలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు. గత పదేళ్లుగా ఏపీకి బీజేపీ ప్రభుత్వం ఎనలేని అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని.. అభివృద్ధికి మద్దతుగా నిలవాలనుకుంటే ఎన్డీఏ కూటమికి ప్రజలు అండగా ఉండాలన్నారు. దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల వృద్ధిలో మన ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి స్థానంలో నిలిచిందన్నారు.. అలాగే పోలవరం ప్రాజెక్టుకు పెద్దఎత్తున నిధులు విడుదల చేయడంలో మోదీ ప్రభుత్వ సహకారం మరువలేనిది అన్నారు. ఏపీని ఆర్థికంగానూ , అభివృద్ధి పరంగానూ అన్నివిధాలా ఆదుకున్న ఘనత బీజేపీ ప్రభుత్వానిది అన్నారు.. అందువల్ల అభివృద్ధిని కొనసాగించాలి అంటే మళ్ళీ ఎన్డీఏకు పట్టం కట్టాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు ఏలూరి రామచంద్రారెడ్డి. ఈ సభలో బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



# దర్శి నియోజకవర్గ టిడిపి పరిశీలకునిగా శాసనాల

దర్శి, మేజర్ న్యూస్: ప్రకాశం జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీర బ్రహ్మం దర్శి నియోజకవర్గానికి పార్టీ పరిశీలకులుగా నియమితులయ్యారు ఈనెల 17 వ తేదీన టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో చిలకలూరిపేటలో జరుగు భారీ బహిరంగ సభకు దర్శి నియోజకవర్గం నుండి పార్టీ కార్యకర్తలను పెద్ద ఎత్తున సమీకరించి విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని శాసనాల అన్నారు. మూడు పార్టీల పొత్తు అనంతరం మొదటిసారిగా చిలకలూరిపేటలో జరుగుతున్న భారీ బహిరంగ సభకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తదితర నాయకులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమి విజయం తధ్యమని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా, దేశానికి మోడీని ప్రధానిగా ప్రజలు కోరుకుంటున్నారని శాసనాల వీరబ్రహ్మం అన్నారు.

# నూతన సచివాలయ భవనం ప్రారంభం

గిద్దలూరు, మేజర్ న్యూస్: గిద్దలూరు మండలం కంచిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి సచివాలయ భవనాన్ని ప్రారంభించిన గిద్దలూరు నియోజకవర్గపు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి ఎంపీపీ కడప లక్ష్మీ వంశీధర్ రెడ్డి, సర్పంచి రాజమ్మ ఎంపీటీసీలు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లా గ్రంథాలయంలో బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో అవకతవకలపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా గ్రంథాలయంలో సంస్థలో బ్యాక్ లాగ్ పోస్టులు నియామకాల్లో జరిగిన అవకతవకలను కలెక్టర్ జోక్యం చేసుకొని ఈ ఘటనకు పాల్పడినటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులు తమ చదువుకు తగిన ఉద్యోగాలు రాక ఎదురుచూస్తున్న ఈ పరిస్థితుల్లో జిల్లా గ్రంథాలయ సంస్థలో బ్యాక్ లాగ్ పోస్టులు నోటిఫికేషన్ గత సంవత్సరం మార్చిలో జిల్లా గ్రంథాలయ సంస్థల్లో బ్యాక్ లాగ్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. అప్పుడే భర్తీ చేయకుండా కాలయాపన చేసి నేడు హడావుడిగా ప్రభుత్వ అధికారులు, పాలకులు పోస్టులను అమ్మకానికి పెట్టారని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి అన్నారు. ఇవి ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వాటిని బ్యాక్ లాగ్ పోస్టులు కింద ప్రకటించి మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చి భర్తీకి చర్యలు తీసుకుంటారు. అయితే వీటికి ఎటువంటి ఇంటర్వ్యూలు గాని రాత పరీక్షలు గాని ఉండవు, వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులుగా తేల్చి పోస్టింగ్ ఆర్డర్లు ఇస్తారన్నారు, ఈ ప్రక్రియలోనే అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. జిల్లా గ్రంథాలయ సంస్థల్లో లైబ్రరీ పోస్టులు 2, అటెండర్ పోస్టులు 2, వాచ్మెన్ పోస్టులు 2 బ్యాక్ లాగ్‌లో ఉన్నాయి అన్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారిలో తమకు



సంబంధించిన వారిని, డబ్బులు ఇచ్చే వాళ్లను ఎంపిక చేసుకొని వారితో బేరసారాలు చేయడం నిరుద్యోగులను మోసం చేయడమే అన్నారు. అయితే ఒక్కో పోస్టుకి 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఒప్పందాలు చేసుకొని వారికి ఆ పోస్టులు కట్టబెట్టేందుకు పూనుకోవడం చట్టం రీత్యా నేరం అన్నారు. అర్హులైన వారిని ఏదో కుంటి సాకులతో పక్కన పెట్టేసారని అన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కూడా భర్తీ వ్యవహారంలో పారదర్శకంగా లేదని అన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని విచారణ కమిటీ వేసి ఈ అక్రమాలకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని అదేవిధంగా అర్హులైన వారికి ఆ పోస్టులు ఇచ్చే విధంగా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. డివైఎఫ్ఐ నగర అధ్యక్షుడు కిరణ్, రాంబాబు

# టిడిపి సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం

సీఎస్ పురం,మేజర్ న్యూస్: మండలకేంద్రమైన సీఎస్ పురం పట్టణంలో టీడీపీ అధిష్ఠానం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు మండల టిడిపి నాయకులు రేనాటివెంకటేశ్వర్లు(ఆర్ వి) ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు వివరించి రాష్ట్రంలో రాష్ట్రప్రజల సంక్షేమానికి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించి అధికారం చేపట్టిన వెంటనే అమలు చేస్తారని అదే



విధంగా రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమానికి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడిప్రభుత్వం ఆవశ్యకతను వివరించి టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరించి ప్రజలు రామరాజ్య స్థాపనకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడానికి ప్రతిఒక్కరూ మద్దతిచ్చి అండగా నిలబడి గెలిపించాలని అన్నారు.ఈకార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శిలఫలకావిష్కరణ

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం మరియు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫలకాల ఆవిష్కరణ నిర్వహించారు. స్థానిక



ఆర్‌టిసి బస్టాండ్ వద్ద అప్రోచ్ సిమెంట్ రోడ్డు, డ్రైనేజి, మసీదు సెంటర్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ స్లాబ్, కల్వర్టు, మురుగునీటి కాలువ, సిమెంట్ రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి బుధవారం కరణం బలరాం మరియు కరణం వెంకటేష్‌బాబులు శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుత్తేదారులకు కరణం బలరాంతో పాటు కరణం వెంకటేష్‌బాబు పలు సూచనలు, సలహాలు అందజేసి, అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్ బాబు, డాక్టర్ వరికూటి అమృతపాణి, డాక్టర్ బాబురావు, మల్లెల లలితా రాజశేఖర్, యాతం మేరిబాబు, శిఖా సురేష్, చీమకుర్తి బాలకృష్ణ, సల్లూరి అనిల్, బత్తుల అనిల్, కంపా అరుణ్, కలవకూరి యానాదిరావు, షేక్ కబీర్, చిలుకోటి శ్రీనివాసరావు, షేక్ మొహమ్మద్, వాసిమల్ల బ్రదర్సు, పైడి రాజేష్, గరికపాటి సుధీర్, బొల్లాపల్లి అనిల్, జంగా ప్రేమ్‌కుమార్, తలకాలయ సుధీర్, గోసాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం

మార్కాపురం, మేజర్ న్యూస్: ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నెహ్రూ యువ కేంద్రం ప్రతినిధులు అవగాహన కల్పించారు. నెహ్రూ యువ కేంద్రం



మార్కాపురం ఆధ్వర్యంలో మార్కాపురం లోని ఇందిరా కళాశాలలో ఇంటెన్సివ్ ఓటర్ అవేర్నెస్ అండ్ రిజిస్ట్రేషన్ డ్రైవ్ కార్యక్రమం కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ తో కలసి సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు నమోదు, ఓటు హక్కు ప్రాధాన్యత హక్కులపై పలు అంశాలపై వివరించడం జరిగింది. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల్లో ముఖ్యమైనది ఓటు అని ఓటు అనే ఆయుధాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలియచేయడం జరిగింది. ఓటు వేయడం ప్రాముఖ్యత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని గ్రామాల్లో సైతం అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా చూడాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ వై కే ప్రతినిధి సాయి సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ ఉషా ఈశ్వరన్, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ పుష్పలత, అసిస్టెంట్ ప్రొఫెసర్ మల్లేష్, రాయల్ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి బి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ మొదటి అంతస్తు ప్రారంభం

చీరాల, మేజర్‌న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి గ్రామ సచివాలయ మొదటి అంతస్తు భవనాన్ని ప్రారంభించారు. స్థానిక రామకృష్ణాపురంలో బుధవారం నూతనంగా నిర్మాణం చేపట్టిన పంచాయితీ కార్యాలయ మొదటి అంతస్తు భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా కరణం బలరాం బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం బలరాం చేతుల మీదుగా నూతన అంతస్తు భవనాన్ని ప్రారంభింపజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, పంచాయితీరాజ్ డీఈ శేషయ్య, ఆసాది అంకాలరెడ్డి, జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్‌బాబు, డాక్టర్ హేమా సుబ్బారావు, నల్లబోతుల రాజ్‌కుమార్, దివి జయరావు, అందే సుబ్బారాయుడు,



అక్కల హరిబాబు, రమణయ్య, పృధ్వి ధనుంజయ్, గుంటూరు వెంకట సుబ్బారావు, బండారు జ్వాల, బీరక పరమేష్, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు ను పుడ్చించిన టిడిపి నేత

దర్శి, మేజర్‌న్యూస్: రోడ్డు పై ఉన్నా గుంతలను పుడ్చించి టిడిపి నేత మానవత్వం చాటుకున్నారు. శివాలయం వీధిలోని చాప్ల వద్ద గుంటలు పడటం తో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గమనించిన ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి సంగ తిరుపతి రావు. గుంతలు ను పుడ్చించారు. సుమారు 10వేలు రూపాయలు తన డబ్బులు వెచ్చించి గుంతలు పుడ్చి ఇంచారు. తిరుపత రావు ను పలువురు అభినందించారు.



## అద్దంకి స్టేషన్‌కు చేరిన 10వ తరగతి ప్రశ్నా పత్రాలు

అద్దంకి, మేజర్ న్యూస్: ఈనెల 18వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు బుధవారం ఉదయం అద్దంకి పోలీస్ స్టేషన్ కు చేరాయి. బాపట్ల డిఇఓ కార్యాలయం నుంచి ప్రత్యేక



రక్షణ లో సెట్ 2 పరీక్ష పత్రాలు స్టేషన్ కు చేరినట్లు మండల విద్యాశాఖ అధికారి 2 బి. సుధాకర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నాయని ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయి అన్నారు. మొత్తం ఏడు (వైదన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అద్దంకి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, కాకాని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బెల్ అండ్ బెనెట్ స్కూల్, శ్రీ చైతన్య పాఠశాల) పరీక్ష కేంద్రాలలో 1160 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వెల్లడించారు. రూట్ ఆఫీసర్ గా ఎంఈఓ 2 సుధాకర్ బాబు, అసిస్టెంట్ రూట్ ఆఫీసర్ గా ఎం వి రమణారెడ్డి వ్యవహరించనున్నటు వెల్లడించారు.

## దశదిన కర్మలో పాల్గొన్న మంత్రి నాగార్జున

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగమూరు గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు తేళ్ళ .వీరభద్రయ్య తండ్రి తేళ్ల పాపయ్య దశదినకర్మ బుధవారం జరిగింది.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు. నాగార్జున హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు దుంపా. చెంచిరెడ్డి, జడ్పీటిసి దుంపా. రవణమ్మ, జేసిఎస్ కన్వీనర్ దుంపా. యల మందరెడ్డి , ఎంపీపీ బుడంగుంట. విజయ, స్థానిక నాయకులు అబ్బూరి. శంకర్రావు ఎస్.కె .అల్లి సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



## భారీగా తగ్గిన సింగర కొండ హుండీ ఆదాయం

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం జరిగింది. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన లెక్కింపు కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగింది. దేవస్థానం ఈవో సుభద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమానికి పర్యవేక్షణ అధి కారిగా పంగులూరు గ్రూపు దేవస్థానాల ఈవో శ్రీనివాసరావు వ్యవహరిం చారు. గత ఏడాది డిసెంబర్ 13వ తేదీ నుంచి ఈనెల 13వ తేదీ వరకు మూడు నెలల కాలానికి వచ్చిన ఆదాయాన్ని లెక్కించగా 21,66,561 నగదు తో పాటు యూఎస్ఏ డాలర్స్ 15, ఇంగ్లాండ్ పౌండ్స్ 120 వచ్చాయి. గతంలో మూడు నెలల ఐదు రోజుల కాలానికి 31,43,923 రూపాయల ఆదాయం రాగా బుధవారం జరిగిన లెక్కింపులో గతం కన్నా 9,77,362 రూపాయల ఆదాయం తగ్గినట్లైంది.



## అన్నా చొరవతో టైలర్ కాలనీలో గ్రావెల్ రోడ్లు ఏర్పాటు

పొదిలి ,మేజర్ న్యూస్ : స్థానిక టైలర్స్ కాలనీ లోని రోడ్ల దుస్థితి పై మాజీ పట్టణ అధ్యక్షుడు షేక్ రబ్బానీ భాషా గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు దృష్టికి తీసుకువెళ్లారు.వెంటనే స్పందించిన అన్న వెంకట రాంబాబు టైలర్స్ కాలనీలో గ్రావెల్ రోడ్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.దీంతో వైకాపా మాజీ పట్టణ అధ్యక్షుడు షేక్ రబ్బాని భాషా దగ్గరుండి టైలర్స్ కాలనీలో గ్రావెల్ రోడ్లు ఏర్పాటు చేస్తున్నారు. గ్రావెల్ రోడ్ల నిర్మాణాన్ని బుధవారం ఏఇ భూపాల్ రెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు.



# మా నాన్నను గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తారు

## మాజీ ఎమ్మెల్యే కందుల తనయుడు కందుల విఘ్నేష్ రెడ్డి

పొదిలి, మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గ ప్రజలు తన తండ్రి కందుల నారాయణరెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి అన్నారు. బుధవారం 16వ వార్డు, రాజుపాలెం గ్రామంలో ఆయన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని విధాల సర్వనాశనం చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు వస్తేనే ప్రజలకు భవిష్యత్తు గ్యారెంటీ ఉంటుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తన తండ్రి కందులు నారాయణరెడ్డిని ప్రజలు ఆశీర్వదిస్తే మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారని చెప్పారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆరోపించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి వచ్చిన కందుల విఘ్నేష్ రెడ్డి కి ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు తిలకం దిద్ది,హారతులు పట్టారు. తొలుత కందుల విగ్నేష్ రెడ్డికి పలువురు టిడిపి నాయకులు పూలమాలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ , మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వినర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్ లు కాటూరి చినబాబు,స్వర్ణగీత, మాజీ శివాలయం చైర్మన్ సామంతపుడి నాగేశ్వరరావు ,జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్ బాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మాజీ ఎంపీటీసీలు సయ్యద్ ఇమామ్ సాహెబ్ , గాలి ముట్టి నరసింహారావు,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్ మహిళా, మహిళ నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మైనార్టీ నాయకులు మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, షేక్ షాహిద్, వీరిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు ఖల్నాయక్,షేక్ మౌలాలి,పంచాయతీ జిలానీ,ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ, దివ్వెల మురళి, రోల్ల శీను, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఎంపి, షేక్ కాలేషా , డి మురళి తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో పర్యటించిన వైసిపి నాయకులు

సంతమాగులూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని సజ్జాపురం కొప్పరం గ్రామాలలో బుధవారం అద్దంకి వైసిపి ఇన్చార్జ్ పాణ్యం చిన హనిమిరెడ్డి సోదరులు మండల వైసీపీ పరిశీలకులు కైపు మహేష్ రెడ్డి పర్యటిం చారు మేము సిద్ధం మా బూతు సిద్ధం అనే కార్య క్రమాన్ని సజ్జాపురం కొప్పరం గ్రామాలలో నిర్వహించారు రానున్న ఎన్నికల దృష్ట్యా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## జనరిక్ మెడికల్ షాపును ప్రారంభించిన పిడిసిసి బ్యాంక్ చైర్మన్ బన్నీ

పొదిలి ,మేజర్ న్యూస్ : స్థానిక విశ్వనాధపురం లోని డాక్టర్ ఇమాం సాహెబ్ వీధిలో బుధ వారం సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన జనరిక్ మెడికల్ షాపును జిల్లా పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ బన్నీ, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పి డి సి సి బ్యాంక్ చైర్మన్ బన్నీకి మాదాల వారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళ ఈశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాదాలవారిపాలెం సొసైటీ డైరెక్టర్ మల్లాపురం నరసింహులు, సహకార బ్యాంకు మేనేజర్ వి సూర్యనారాయణ, సుధాకర్ రెడ్డి, సానికొమ్ము వెంకటరెడ్డి , బీరం కృష్ణారెడ్డి,ఆనికాళ్ల రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మూడో రోజుకు అంగన్వాడి ఆయాలు దీక్షలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీ ఆయాలకు ప్రమోషన్స్ ఇవ్వాలని కోరుతూ అంగన్వాడీ ఆయాలు చేస్తున్న నిరవధిక దీక్షలు మద్దిపాడులో మూడోరోజు కొనసాగాయి. బుధవారం దీక్షలను అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు జయప్రద ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత ఉండి జీవో ఉన్న రాజకీయ ఒత్తిళ్లు నేపథ్యంలో ప్రమోషన్స్ ఇవ్వకుండా ఆపుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా వారికి ప్రమోషన్స్ ఇవ్వకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని తెలిపారు. దీక్షలో సిఐటియు నాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి, అంగన్వాడి ఆయాలు గోవిందమ్మ, ధనలక్ష్మి, రాజకుమారి తదితరులు ఉన్నారు.



## క్విస్ వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని క్విస్ సెట్ ఎన్ఎస్ఎస్ యూనిట్ స్టెప్ ఒంగోలుతో కలిసి నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. వక్తలు వ్యక్తిత్వ వికాసం, మానసిక ఆరోగ్యం గురించి ప్రేరణ ఇచ్చారు. విద్యార్థులు అనవసర విషయాలకు సోషల్ మీడియాకు అలవాటు పడి జీవితాలను పాడు చేసుకోవద్దని, టెక్నికల్ కోర్సులతో పాటు కొన్ని పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కోర్సులు నేర్చుకోవాలని విద్యా ర్థులకు సూచించారు. క్రీడలు, సాంస్కృతికాలు వంటి బాహ్య కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా వారి వ్యక్తిగత, సామాజిక జీవితాన్ని సంతోషంగా నడిపించవచ్చని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టెప్ మేనేజర్ శ్రీమన్నారాయణ, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వై.వి. హనుమంత రావు, వైస్ చైర్మన్ డా.ఎన్.శ్రీగాయత్రీదేవి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని క్విస్ సెట్ ఎన్ఎస్-ఎస్ అధికారులు, ఇతర అధ్యాపకులు సమన్వయం చేశారు.



## పేదింటి మహిళలకు వైయస్ఆర్ ఆసరా

కొండపి, మేజర్‌న్యూస్: పేదింటి మహిళ్ల లకు ప్రభుత్వం ఆసరాగా నిలిచిందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, కొండపి వైసీపీ ఇంచార్జి ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం కొండపిలో నిర్వహించిన ఆసరా చెక్కుల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.




నియోజకవర్గంలో 15230మంది లబ్ధిదారులకు రూ. 28.55 కోట్లు జమ కానున్న ట్లు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు ఆహర్నిశలు కష్ట పడుతున్నారన్నారు. దేశ వ్యాప్తంగా సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వైసీపే అన్న విషయం గుర్తు చేశారు. ఇంతటి సాయం అంది స్తున్న ముఖ్యమంత్రిని మరల గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మహిళ్ళలు ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలుపుతూ థాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ఆడపడుచులతో కలిసి కేకు కోసి పంచి పెట్టారు. కార్యక్రమంలో ఏసీ సమత, ఏపీఎంలు, తహసీల్దార్లు, వెలుగు సీసీలు, వీవోఏలు నాయకులు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పంచాయతీల పరిధిలో సిసి రోడ్ల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాలలో సిమెంట్ రోడ్ల శంకుస్థాపనలు బుధవారం నాడు కటకానిపల్లి గ్రామంలో 10 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణమునకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ పనులలో భాగంగా



పెద్ద దోర్నాల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరానగర్ నందు ఎంపీపీ జనరల్ ఫండ్స్ కింద ఐదు లక్షల వ్యయంతో సైడ్ కాలువల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేయడం జరిగింది. అదే విధంగా సిమెంట్ రోడ్డు నిర్మాణం కొరకు 15 లక్షల వ్యయంతో తిమ్మాపురం ఎస్సీ పాలెం లో సిసి రోడ్డు అభివృద్ధి కొరకు దోర్నాల కేజీ రోడ్డు నుండి వీరారెడ్డి ఇంటి వరకు 10 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణం పోస్ట్ ఆఫీస్ బజారు మరియు ఇతర బజార్లో కలిపి మొత్తం 25 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ మ్యాచింగ్ గ్రాంట్‌తో పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రారంభమునకు దోర్నాల సర్పంచి చిత్తూరి హారిక మండల పరిషత్ అధ్యక్షురాలు గుమ్మా పద్మజా ఎల్లేస్, జడ్పిటిసి సభ్యులు లతా చంద్రకాంత్ నాయక్, ఉపసర్పంచ్ దూదేకుల రసూల్, మండల మాజీ వైస్ ఎంపీపీ ఎక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రావికింది రామారావు, పళ్ళ మల్లికార్జున, నాయకులు వెన్నా వెంకటేశ్వర రెడ్డి, గజవల్లి బాలకాశయ్య, అల్లు రమణారెడ్డి, మండ్ల రమణ, మాజీ సర్పంచ్ బొగరపు రమేష్, కాంట్రాక్టర్ అల్లు ఆంజనేయ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి

కొండపి, మేజర్‌న్యూస్: మొల్ల రామాయణం రాసిన కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు కొండపి శాఖ గ్రంధాలయంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక



శాఖ గ్రంధాలయంలో గ్రంథపాలకుడు బీ.కోటేశ్వరరావు పాటకులతో కలిసి మొల్ల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె కీర్తిని కొనియాడారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ రాఘువేంద్ర శర్మ, పలువురు పాఠకులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో రైతాంగ ఉద్యమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలు ప్రచారం

మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఢిల్లీలో జరుగుతున్న రైతాంగం ఉద్యమానికి మద్దతుగా మండల కేంద్రమైన మద్దిపాడులో నిర్వహించే సంఘీభావ



కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు కనపర్తి సుబ్బారావు అన్నారు. బుధవారం మద్దిపాడు, వెల్లంపల్లి, మల్లవరం, గుండ్లాపల్లి పలు గ్రామాల్లో కరపత్ర ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కనపర్తి సుబ్బారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరై రైతులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉబ్బా ఆదిలక్ష్మి, యలమంద, సుబ్బారావు, పలువురు పాల్గొన్నారు.

## దూబగుంటలో పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంట 1 అంగన్ వాడి సెంటర్ నందు పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమం నిర్వహించినారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్ వైజర్ లక్ష్మి దేవమ్మ హాజరైనారు. ఆమె మాట్లాడుతూ బాలింతలు, గర్భవతులు




పౌష్టికాహారం పై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం దూబగుంట గ్రామ మహిళలతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించినారు. కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్తలు నల్లపు మాధవి, బేబీ ఝాన్సీ, స్వాతి, సునీత, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నర్స్ అంటే ప్రాణదాత

**ప్రకాశం లో సరోజిని దేవి నర్సింగ్ కళాశాల తొలివార్షికోత్సవ వేడుకలు**








కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రపంచంలో నర్స్ అంటే ప్రాణదాతగా భావిస్తారని సరోజినీ దేవి నర్సింగ్ కళాశాల నిర్వాహకురాలు కంచర్ల విజయ్ ఇంద్రా దేవి వ్యాఖ్యానించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ సెమినార్ హాలులో బీ.ఎస్సీ నర్సింగ్ విద్యార్థినులు తోలి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నైటింగేల్ స్మరణతో జ్యోతులు వెలిగించి, ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా విజయ ఇందిరా దేవి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో పెరుగుతున్న వృత్తి నైపుణ్యాలను గమనించాలని సూచించారు. వ్యాధిగ్రస్తుడు వైద్యశాలలో నిర్వి కారంగా పడుకొని ఉన్న సమయంలో నర్సు రాక దేవతను తలపిస్తుందన్నారు. భావ వ్యక్తీకరణ లో విద్యార్థులు ఒకరికొకరు పోటీ పడుతూ ఉండాలని, బీ.ఎస్సీ డిగ్రీ పూర్తయ్యేలోగా తాను ఇంగ్లీషులో పరి పూర్ణిత సాధనకు సహాయపడతానని అభయమిచ్చారు. సాఫ్ట్ వేర్ రంగంలో ప్రతి దశాబ్ద కాలంలో ఒడిదుడుకులు ఎదురవుతాయి. వైద్య వృత్తిలో అటువంటి పరిస్థితులు ఎదురు కాబోవని ఇంద్రాదేవి స్పష్టం చేశారు. పెరుగుతున్న వైద్యశాలలు, వైద్య కళాశాలలు దీనికి తార్కాణ మన్నారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో వైద్య సంబంధిత కోర్సు మంజూరు, విద్యార్థినులకు 100 శాతం హాస్టల్ వసతి కల్పించడం కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పట్టుదలకు తార్కాంణమన్నారు. జర్మనీ కోర్స్ ఆరు నెలల్లో శిక్షణ పూర్తి చేయించి అక్కడ లక్షల వేతనాలతో సరోజినీ దేవి కళాశాల విద్యార్థులు అలరారేలా చేయించడం తన లక్ష్యమన్నారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ 120 విద్యార్థులతో ప్రారంభమైన ఇంజనీరింగ్ కాలేజీ వేలాది మందితో ప్రఖ్యాతిగాంచి, ప్రపంచ దేశాలలో పలు ప్రముఖుల కంపెనీలలో వర్ధిల్లుతుందని, నర్సింగ్ కాలేజీని ప్రగతి పథంలో నడిపిస్తామని భరోసా ఇచ్చారు. ప్రిన్సిపాల్ పి.జ్యోతి, కే.సోనీలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అకడమిక్స్ ఇన్ ఛార్జి ఎస్.ఎం. మీరావలి, నర్సింగ్ కాలేజీ డైరెక్టర్లు వి.హరిబాబు,జి.ప్రసాద్ లు పాల్గొన్నారు. ప్రకాశం వ్యవస్థాపకులు కంచర్ల రామయ్యను శాలువాతో సత్కరించారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

**- ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కా రానికి కృషిచేయాలని అదేవిధంగా ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు



వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో గ్రామ పంచాయతీలలో వేసవి నీటిఎద్దడిని గుర్తించి ముందుగానే తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలని చేతిపంపు బోర్లు మోటార్ పంపులు మరమ్మతు చేయించుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేయాలని ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని అన్నారు ఈసందర్భంగా గురువారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయం నందు వాలంటీర్లకు వందనం అదేవిధంగా ఇటీవల రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన వైయస్సార్ చేయూత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ వస్తున్నారని మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలో వాలంటీర్లు లబ్దిదారులు వచ్చేవిధంగా చూడాలని కార్యదర్శులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ జి.కృష్ణయ్య, ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, మండల వైసీపీ అధ్యక్షుడు బి.వెంకటయ్య, మండల జేసియస్ కన్వీనర్ బి.తిరుపతిరెడ్డి, సర్పంచులు షేక్ బుజ్జి, బొట్లా చిరంజీవి, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలను రాజకీయ ప్రచారానికి దూరంగా ఉంచాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: దేశంలోని ఏ రాజకీయ పార్టీ కానీ, ఎన్నికలలో వారి పార్టీ ప్రచారం కోసం పార్టీలు కానీ అభ్యర్థులు కానీ చిన్న పిల్లలను వాడకూడదని దేశంలోని రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన జారీ చేసిందని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్ అన్నారు. ర్యాలీలు, ప్రచారం, ప్రకటనల్లో పిల్లలను దూరంగా ఉంచాలని లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈసీ ఈ ప్రకటన విడుదల చేసినట్లు పేర్కొన్నారు. పోస్టర్లు, పాంప్లెట్ల పంపిణీ కానీ, నినాదాలు చేయడానికి కూడా పిల్లలను వాడకూడదని ఈసీ తెలిపిందని అన్నారు. ర్యాలీల సమయంలో తమతో పాటు చిన్న పిల్లలను తీసుకువెళ్లరాదని పేర్కొన్నదని ఈ నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈసీ వెల్లడించిందని తెలిపారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

## నాడు - నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నతమైన మార్పుల

కందుకూరు,మేజర్‌న్యూస్: పేదలు చదువుకునే ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విద్యను ప్రవేశపెట్టి, అధునాతన బోధనా విధానలను విద్యార్థులకు కల్పించాలనే ఆలోచన దేశంలోనే ప్రప్రథమంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, సంక్షేమ మౌలిక వసతుల సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్ (ఏపీఈడబ్ల్యూఐడీసీ) యనమల నాగార్జున యాదవ్



తెలియజేసారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన ఉన్నతమైన మార్పులను, అదనంగా నిర్మించిన తరగతి గదులను, నిర్వహిస్తున్న డిజిటల్ క్లాస్ రూమ్స్ లను పరిశీలించారు. కందుకూరు బాలికల ఉన్నత పాఠశాల, ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొడవలూరు మండలంలోని నార్త్ రాజుపాలెం ఉన్నత పాఠశాల, మరియు నెల్లూరు పట్టణంలోని కేఎన్‌ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలను నాగార్జున యాదవ్ మరియు ఏపీఈడబ్ల్యూఐడిసి బృందం సందర్శించారు.రాష్ట్రంలో రూ. 17 వేల కోట్ల పైగా వెచ్చించి ప్రభుత్వ బడుల్లో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ గారు అభివృద్ధి చేసారని, ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించారని, ఈ అవకాశాన్ని విద్యారులందరు తప్పక ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ పర్యటనలో ఏపీఈడబ్ల్యూఐడిసి ఈఈ సాంసన్, ఏఈ నాజీరుద్దీన్, శ్రీనివాసులు, వైకాపా పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ముండ్లపాడు గ్రామ సచివాలయ ప్రారంభోత్సవంలో కేపీ నాగార్జున రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని 43.60 లక్షల రూపాయలతో నిర్మించిన ముండ్లపాడు-1 గ్రామ సచివా లయాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమానికి మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు, గిద్దలూరు సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి



హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైస్ ఎంపీపీ బండారు నోవెల్, మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి, దొడ్డంపల్లి కృష్ణారెడ్డి, సుబ్బారావు మొదలగు వారు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులు దౌర్జన్యాలపై ప్రజలు తిరగబడతారు

### మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని తర్లుపాడు మండలం లోని కందల్లపల్లి గ్రామ వాస్తవ్యుడైన అప్పల బ్రహ్మ తేజ కుమార్ ఈరోజు ఆ గ్రామ వైసిపి నాయకుడైన సర్పంచ్ గాయం వెంకటేశ్వర్ రెడ్డి అలియాస్ బొర్రయ్య దాష్టికాలకు బలై ఆత్మహత్య ప్రయత్నం చేశారు. బ్రహ్మ తేజను గ్రామస్తులు వెంటనే మార్కాపురం జిల్లా ఆసుపత్రికి తర లించారు. వారిని పరామర్శించడానికి మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి విచ్చేసి బాధిత కుటుంబానికి అన్ని అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ వైసీపీ అరాచకాలకు అంతే లేదని విద్యావంతుడైన బ్రహ్మ తేజ బీకాం కంప్యూటర్ చదివాడని తరువాత గ్రామ పొదుపు సంఘాల్లో వివివోగా పని చేస్తున్నారని గత 11 నెలల నుంచి జీతం రాకుండా వైసిపి నాయకుడైన బొర్రయ్య అడ్డుకుంటున్నాడని ప్రశ్నించినందుకు చివరకు కుటుంబ సభ్యులను మహిళలను సైతం నానా దుర్భాష లాడారని సభ్యసమాజం వినకూడని మాటలు మాట్లాడారని దాంతో బ్రహ్మ తేజ పురుగు మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడని ఇతనికి ఏదైనా జరిగితే వైసీపీ నాయకులదే బాధ్యత అని, తక్షణమే పోలీస్ శాఖ వారు కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్టు చేయాలని లేనిచో ఆందోళన ఉదృతం చేసి బాధితులకి న్యాయం చేస్తామన్నారు. ఈ సంద ర్భంగా సదరు గ్రామస్తులు మాట్లాడుతూ వైసీపీ నాయకుల ఆగడాలు ఎక్కువయ్యాయని పోలీసులు సదరు కుటుంబానికి న్యాయం చేయాలని విన్నవించారు. బాధితుల్ని పరామర్శించిన వారిలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, తర్లపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి ఉన్నారు.





# ఎన్నికలకు సన్నద్ధం కావాలి

**ఎన్నికల కమీషన్ సూచనలను తప్పక పాటించాలి**

**జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల కమీషన్ సూచనలను పాటించి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని విధాలా సన్నద్ధం కావా లని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, అధి కారులను ఆదేశించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డితో కలిసి జిల్లాలోని అన్నీ నియోజక వర్గాల ఆర్‌ఓలు, డిఎస్పీలు, ఏఆర్‌ఓలు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు, ఈడిటిలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణమైనా వచ్చే అవకాశం ఉన్నందున నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల కోసం సర్వం సన్నద్ధంగా ఉండాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు సమన్వయంతో టీమ్ వర్క్‌గా ఎన్నికల విధులను నిర్వర్తించాల్సిన అవసరం వుందన్నారు. నియోజకవర్గ పరిధిలో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆర్‌ఓలను ఆదేశించారు. నోటిఫికేషన్ జారీ నుండి పోలింగ్ వరకు చేపట్టాల్సిన రోజు వారి విధులపై చెక్ లిస్ట్‌తో పాటు కార్యాచరణ ప్రణాళికను రూపొంది ంచుకొని, అందుకనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, ఆర్.ఓలను ఆదేశిం చారు. ఎంసిసి (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్)కి సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు వచ్చే అవకాశం ఉందని, ఫిర్యాదు అందిన వెంటనే సకాలంలో విచారణ చేసి రిపోర్టులు అందించేలా ఆర్.ఓ లు చర్యలు తీసుకోవాలన్నారు. అంతర్ జిల్లాల సరిహద్దు ప్రాంతాల బలోపేతంపై సమ న్వయం అవసరమన్నారు. నోటిఫికేషన్ నుండి పోలింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అధికా రులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎన్ని కలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరి గేలా విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి మాట్లా డుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికా రులు, పోలీసు అధికారుల మధ్య సమన్వయం అత్యంత కీలకమన్నారు. క్షేత్రస్థాయిలో, గ్రామ, మండల స్థాయిలో కూడా అధికారుల మధ్య ప్రతి రోజు సమన్వయం ఉండాలన్నారు. జిల్లాలో చెక్ పోస్టులు నడుస్తున్నాయని, అక్కడ సీజర్స్ ముఖ్య మన్నారు. క్రిటికల్, వల్నరబుల్ ప్రాంతాల్లో విలేజ్ అసెస్మెంట్ రిపోర్టు తీసుకోవాలన్నారు. బైండోవర్ కేసులుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులను ఆదేశించారు. ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లో బ్యారికేడింగ్ పటిష్టంగా చేపట్టాలని సూచిం చారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేలా అధికా రులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గాల అర్.ఓలు ఆయా నియోజకవర్గాల్లో చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, జడ్పీ సీఈఓ జాలిరెడ్డి, నియోజకవర్గాల అర్.ఓలు, ఈఆర్‌ఓ లు, అయా నియోజక వర్గాల డిఎస్పిలు, సి.ఐలు, వివిధ విభాగాల నోడల్ అధికారులు, తదితరలు పాల్గొన్నారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న నల్లమల్లి బాలు

**అనుచర వర్గంతో తెలుగు దేశం పార్టీలోకి చేరిక**

**పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికిన దామచర్ల**

**దామచర్ల గెలుపే లక్ష్యంగా పని చేస్తాం : నల్లమల్లి బాలు**







ఒంగోలు, మేజర్‌న్యూస్: వైసిపి యువ నేత, ఆర్యవైశ్య నాయకులు, బంగారు వ్యాపారి నల్లమల్లి బాలు తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైసిపిని వీడి బుధవారం అనుచరులతో టిడిపిలోకి చేరారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్య క్షులు, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ బాలుతో పాటు అనుచరులకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఆర్యవైశ్య నాయకులు, యువత అత్యధిక సంఖ్యలో వైసీపిని వీడి టిడిపిలోకి చేరారు. అనంతరం దామచర్ల మాట్లాడుతూ వైసీపి పాలనలో అన్నీ వర్గాల ప్రజలు దగా పడ్డారన్నారు. రాష్ట్ర అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని మరిచారు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యింద న్నారు. ఇక్కడ ఒంగోలులో ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలినేని ఒంగోలు అభివృద్ధిని గాలికొదిలేశారు. ప్రశ్నించిన వారిపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. అందుచేతనే వైసిపిని వీడి టిడిపిలోకి వస్తున్నారని, వారికి టిడిపి పెద్ద పీట వేస్తుందని అన్నారు.

**దామచర్ల గెలుపే మా లక్ష్యం:నల్లమల్లి బాలు**

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో దామచర్ల గెలుపే లక్ష్యంగా తాము పని చేస్తామని నల్లమల్లి బాలు అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంతో పాటు ఒంగోలు భ్రష్టు పట్టిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంగోలు అభివృద్ధిని బాలినేని గాలికొదిలే శారు. నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. గత టిడిపి ఐదేళ్ళ పాలనలో దామచర్ల జనార్ధన్ సారథ్యంలో నియోజక వర్గం అన్నీ విధాలుగా అభివృద్ధి జరిగింది. తర్వాత వచ్చిన వైసీపి పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. అందుచేతనే దామ చర్లతో ఒంగోలు అభివృద్ధి సాధ్యమని నమ్మి వైసీపిని వీడి టిడిపిలోకి వచ్చినట్లు నల్లమల్లి బాలు తెలిపారు. దామచర్ల గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

# కోట్ల రూపాయలతో కొత్తపట్నం అభివృద్ధి : ఎమ్మెల్యే బాలినేని



కొత్తపట్నం, మేజర్‌న్యూస్:మండలంలో వైయ స్సార్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలను మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. బుధవారం తహసిల్దార్ కార్యాల యం ఎదురు రూ.43లక్షలతో నిర్మించిన సచివా లయం- 2, కొత్తపట్నం బస్టాండ్‌లో ఆరు లక్షల రూపాయలు సొంత నిధులుతో నాటారు తిరు పతమ్మ జ్ఞాపకార్థం కొత్తపట్నం సహకార సంఘం అధ్యక్షులు నాటారు తిరుపతిరెడ్డి నిర్మించిన బస్ స్టేషన్‌ను బాలినేని ప్రారంభించారు. రంగాయ పాలెంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్, ఆయుష్మాన్ భారత్ నూతనంగా నిర్మించిన భవనాలను ఆయన ప్రారంభించారు. కమిటీ హాల్‌కు భూమి పూజ, ముస్లింలకు కబరస్త ప్రహరీ గోడ నిర్మాణాన్ని పూర్తయినందున ఆయన చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. పాదర్తి గ్రామంలో సర్వేనెంబర్ 1665 బైఏలో 120మంది లబ్ధిదారు లకు ఇంటి నివేషణ స్థలాల పట్టాలను పంపిణీ చేశారు తొమ్మిది లక్షల వ్యయంతో డ్వాక్రా భవ నానికి భూమి పూజ చేశారు. పాదర్తి గ్రామంలో 4వవిడత చేయూత 3006మందికి 5,63,62, 500, ఎమ్మెల్యే బాలినేని చేతుల మీదుగా మండల సమాఖ్య వారికీ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, మండల తహసిల్దార్ హేమంత్ కుమార్ ఎంపీడీవో ఫణి నాయక్, ఏరియా కో ఆర్డినేటర్ విజయమ్మ, వెలుగు ఏపీఎం రజియా సుల్తానా బేగం, మాజీ ఎంపీపీలు వాయిల మోహ న్రావు, బలగాని శ్రీనివాసరావు,సీసీలు రామారావు, మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు ఆర్ఎంపీ డాక్టర్ రాఘవరావు, యువ నాయకులు తంబి కాంతా రావు, శివాజీ, బండి శ్రీను, సురేష్, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు సర్పంచులు, సీసీలు అరుణ కుమారి, రామారావు మహిళలు, చేయూత లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మత్స్యశాఖ సొసైటీలో సభ్యులుగా చేర్చండి

### రామతీర్థం రిజర్వాయర్ చుట్టుపక్కల చేపలు పట్టుకునే ఎస్సీవాసుల వినతి




ఒంగోలు, మేజర్‌న్యూస్: రామతీర్థం రిజర్వాయర్ అనుకొని ఉన్న చుట్టు ప్రక్కల గ్రామాల్లో కాలువలు, చెరువులు, కుంటల్లో ఎస్సీ కులానికి చెందినవారు చేపల వేట చేస్తూ జీవిస్తున్న వారిని రామతీర్థం రిజర్వాయర్‌లో మత్స్యశాఖ సొసైటీలో సభ్యులుగా చేర్పించాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం జిల్లా మత్స్యశాఖ ఏడిని కలిసి వినతి పత్రం అందజేశారు. తమ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలని వినతి ద్వారా వివరించారు. మత్స్యశాఖ సొసైటీలో సభ్యులుగా చేరిస్తే తాము చేపలు పట్టుకుంటూ జీవనం సజావుగా సాగిపోతుందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి రవి, పాముల చిరంజీవి, చట్టి వెంకట ప్రసాద్, పొత్తూరి చెన్నకేవులు, ఇస్తాల శివ తదితరులు ఉన్నారు.

# ఈవియం లపై అవగాహన

త్రిపురాంతకం,మేజర్ న్యూస్: త్రిపురాంతకం మండల పరిధిలో ఈ వి యం లపై ఎలక్షన్ సెక్టార్ అధికారులు బుదవారం అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమం మండలంలోని రాజుపాలెం,త్రిపురాంతకం లోని పాత రామాలయం,అంబేత్కర్ కాలనేరికొన్ని ప్రాంతాలలో కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎలక్షన్ సెక్టార్ అధికారిని నీలిమ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఈ వియంలు పని చేయు విదాన్నని వివరించారు.ఈ వి యం పరికరాలలో ఏడమవైపు వున్న ఎన్నిక చిహ్నం గమనించి ఎదురుగా వున్న బాణం గుర్తు నొక్కితే మీరు ఓటు వేసినట్లు శబ్దం వస్తుందని వివరించారు.శబ్దం వచ్చిన తరువాత మీరు ఏ గుర్తుపై ఓటు వేశారో ఆ గుర్తుకు సంబందించిన ఓటర్ స్లిప్ కొద్ది నిమిషాలు కనిపిస్తుందని సూచించారు.ప్రతి ఒక్క రాజ్యాంగం తమకు కల్పించిన ఓటు హక్కు ఆయుధాన్ని వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటు వినియోగదారుడు ఏటువంటి భయభ్రాంతులకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేయటం జరుగుతుంది అన్నారు.ఎక్కడైనా సమస్య తలెత్తితే తమ దృష్టికి తీసుకు వస్తె వెంటనే పరిష్కారం చూపుతామని సి ఐ సుబ్బారావు బరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏ ఓ వర ప్రసాద్,వి ఆర్ ఓ కాశీం, రమ్యకృష్ణ,సచివాలయంలో సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అర్హులకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

## 10,18వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కృష్ణ చైతన్య



పొదిలి,మేజర్ న్యూస్ : అర్హులకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేనని గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. మంగళవారం స్థానిక పదో వార్డులో జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, 18 వ వార్డులో నగర పంచాయతీ కన్వీనర్ షేక్ నూర్జాన్ బేగం ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి రానున్న ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు తన తండ్రి అన్నా వెంకట రాంబాబును గెలిపించాలని కోరారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం గా మరోమారు జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వచ్చిన కృష్ణ చైతన్యకు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు.. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కృష్ణ చైతన్యకు, వైకాపా నాయకులకు గోలమారి చెన్నారెడ్డి ,షేక్ నూర్జహాన్ బేగం లు పూలమాలు చేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, కేవీ రమణారెడ్డి, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కోవెలకుంట నరసింహారావు, మాజీ జెడ్పిటిసి సాయిరాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీను, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషా,ఆర్యవైశ్య నాయకులు తతా సత్యనారాయణ, మాదాలవారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళఈశ్వర్ రెడ్డి, రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి,మాజీ అధ్యక్షులు కొత్తపులి బ్రహ్మారెడ్డి, రాములవీడు శ్రీనివాసరెడ్డి,కొత్తూరు శీను, వైకాపా ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, సర్పంచులు అంబవరపు నారాయణరెడ్డి, రెడ్డిబోయిన సుబ్బయ్య, ఆవుల వెంకట సుబ్బారెడ్డి, ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్ ,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా, షేక్ మస్తాన్ వలీ, మాజీ వార్డు సభ్యులు చోటా ఖాసిం, ఆవుల చంద్రశేఖర్ రెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్ ,మాజీ ఎంపీటీసీ షేక్ గౌసియా బేగం, షేక్ నాయబ్ రసూల్, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు, నగర పంచాయతీ అధికార ప్రతినిధి కోగర వెంకట్రావు ,గుంటూరి పిచ్చిరెడ్డి, దోర్నాల వరలక్ష్మి , మైనార్టీ నాయకులు రోటి యస్థాని, మందలపు శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా సుకూర్, ముల్లా హసన్ వలి, ముల్లా జాకీర్ , షేక్ రియాజ్ , షేక్ నాసరవలి, షేక్ సందని, ముక్కు శ్రీనివాసరెడ్డి, తాతిరెడ్డి చలమారెడ్డి, కలశం అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తపై వైసిపి నాయకుడు దాష్టికం

### - వీధి రౌడీలా ప్రవర్తిస్తున్న సర్పంచ్ కుటుంబ సభ్యులు

తర్లుపాడు,మేజర్ న్యూస్: టిడిపి కార్యకర్తలపై సర్పంచి కుటుంబ సభ్యులు దాష్టికంగా,దౌర్జన్యం చేస్తున్నారు. వీధి రౌడీల్లా సర్పంచ్ కుటుంబ సభ్యులు ప్రవర్తిస్తున్నారు. పోతలపాడు పంచాయతీలోని కందళ్లపల్లి గ్రామానికి చెందిన అప్పల బ్రహ్మ తేజ కుమార్ పై పోతలపాడు సర్పంచ్ గాయం శ్రీనివాసులు రెడ్డి అన్న గాయం వెంకటేశ్వర రెడ్డి అలియాస్ బొర్రా రెడ్డి దౌర్జన్యం చేస్తున్నాడు. వీధి రౌడీల్లా ప్రవర్తిస్తూ తేజ్ కుమార్ కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. గత నాలుగు సంవత్సరాల నుంచి వీరి కుటుంబం పై వరుసగా దాడులు చేస్తున్నాడు. పని మీద బ్యాంకు కి వెళ్ళగా, బండి మా ఇంటి ముందు పెడతావా అంటూ తేజ్ కుమార్ పై దాడి చేశాడు. టిడిపి ప్రభుత్వంలో వెలుగు కార్యాలయంలో వివోఏ గా పని చేస్తున్న తేజ్ కుమార్ ను బొర్రారెడ్డి సోదరుడు సర్పంచి అధికారాలు చేపట్టిన వెంటనే వివోఏ బాధ్యతల నుండి తొలగించారు. అతనికి రావలసిన 14 నెలల జీతం కూడా ఇవ్వకుండా అధికారులపై ఒత్తిడి తెచ్చాడు. దీంతో తేజ్ కుమార్ చేసేదేమీ లేక ఉన్నత చదువులు చదివి కూడా వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వీరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఒక్కటి కూడా లబ్ధి పొందకుండా అధికారులపై ఆంక్షలు విధించాడు. తేజ్ కుమార్ కు చెందిన సొంత భూమిని కూడా అధికారులపై ఒత్తిడి తెచ్చి వెబ్ ల్యాండ్ నుండి తొలగించి అనేక రకాల ఇబ్బందులకు గురిచేశాడు. మంగళవారం తేజ్ కుమార్ కు అతని భార్యకు ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దూషించాడు. తేజ్ కుమార్ భార్యకు ఒక సచివాలయ ఉద్యోగికి అక్రమ సంబంధం ఉందంటూ గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేశాడు. దీంతో సర్పంచ్ అన్న బొర్రయ్యను ఎదిరించలేక, మనస్థాపానికి గురై బుధవారం ఉదయం పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు బాధితుడు తేజ్ కుమార్ తెలిపాడు. సర్పంచ్ అన్న బొర్రయ్య వీధి రౌడీల్లా ప్రవర్తిస్తూ గ్రామంలోని టిడిపి కార్యకర్తలపై పలు దౌర్జన్యాలు చేస్తుంటాడు. ఇదేమిటి అని ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తుంటాడు. సర్పంచ్ కుటుంబ సభ్యుల ఆగడాలను, దౌర్జన్యాలను చెప్పుకొనలేక, వారిని ఎదిరించలేక తీవ్ర మనస్థాపానికి గురవుతున్నట్లు,తీవ్ర ఆవేదనకు లోనవుతున్నట్లు సమాచారం.పురుగు మందు తాగి అపస్మార్క స్థితిలో ఉన్న క్షతగాత్రుడు తేజ్ కుమార్ ని 108 వాహనం ద్వారా జిల్లా వైద్యశాల కి అతని కుటుంబ సభ్యులు తరలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న అప్పల తేజ్ కుమార్ ని మార్కాపురం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల నారాయణరెడ్డి,పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, ఉడుముల చిన్నపరెడ్డి,జనసేన ప్రధాన కార్యదర్శి బొందలి కాశీరాం సింగ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్వి సురేష్, తర్లుపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు శ్రీనివాసులు వీరిశెట్టి శ్రీనివాసులు, ఆవుల వెంకట్, నాగుల్ మీరా తదితరులు వెళ్లి పరామర్శించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు తర్లుపాడు ఎస్సై వేముల సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



# సచివాలయాలు ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు



కనిగిరి, మేజర్న్యూస్: ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు అందించేందుకు సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకరావడం జరిగిందని కనిగిరి వైసీపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని యడవల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రంను దద్దాల నారాయణ యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం జగనన్న సాధ్యం చేస్తూ పరిపాలన వ్యవస్థను మొత్తం గ్రామాలకు సచివాలయ వ్యవస్థ ద్వారా చేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే తిరిగి సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మడతల కస్తూరి రెడ్డి ,ఎంపీపీ దంతులూరి ప్రకాశం, యడవల్లి సర్పంచ్ కాసుల గురవయ్య, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, మాలి, బొబ్బర్ది రాజశేఖర్ రెడ్డి, అట్లా వెంకటేశ్వర్రెడ్డి, శేఖర్ రెడ్డి, అంబటి మోసి, జీవరత్నం, కూరేసు, అన్నం అంకయ్య, వట్టివేల రంగబాబు, అల్లాటిపల్లి శ్రీరామ్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న వైరల్ జ్వరాలు

- నాయుడు పాలెం, పసుపు గళ్ళు, మారెళ్ల జ్వర పిడితులు అధికం
- కన్నెతి చూడని ఆరోగ్య శాఖ
- ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులు




ముండ్లమూరు, మేజర్న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో జ్వర పీడీతులు అధికంగా ఉన్నారు. ఒక్కొక గ్రామాలలో వందల సంఖ్యలో జ్వర పీడీతులు ఉన్నారు. వారం రోజులు నుంచి జ్వరాలతో బాధ పడుతున్న ఆరోగ్య శాఖ అధికారులు కనీసం గ్రామానికి వచ్చిన దాఖలాలు లేవని బాధితులు అంటున్నారు. మండలం లోని నాయుడు పాలెం, మారెళ్ల, పసుపు గళ్ళు గ్రామాలలో జ్వర పీడీతులు ఎక్కువగా ఉన్నారు. ఎన్.ఎ.పి వాటర్ తాగటం వల్లనే జ్వరాలు బారిన పడ్డమని అంటున్నారు. ఎన్. ఎపి వాటర్ రంగు మారి వస్తున్నాయని గత్యంతరం లేక ఆ నీరే తాగటంతో జ్వరాలు బారిన పడ్డమని పలువురు ఆరోపిస్తున్నారు. నాయుడు పాలెం సర్పంచ్ భార్య, భర్తలు ఇరువురు వారం రోజులు నుండి జ్వరంతో బాధ పడుతున్నారు. కొందరు అద్దంకి, దర్శి ప్రైవేట్ హాస్పిటల్‌లో చికెత్స పొంది జ్వరం తగ్గిన కిళ్ళు నొప్పులతో మంచలకే పరిమితం అయ్యారు. అద్దంకిలోని పలు ప్రైవేట్ హాస్పిటల్‌లో జ్వర పీడీతులతో నిండి పోయాయి. సంబంధిత శాఖ అధికారులు స్పందించి గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, మంచి నీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# జగవన్న పథకాలు వచ్చాయని చెప్పటమే గీతాంజలి పాపమా...!

పొదిలి మేజర్ న్యూస్ : పేదింటి ఆడబిడ్డ గీతాంజలి ఆత్మహత్యకు కారణం తెలుగుదేశం, జనసేన పార్టీలేనని వైసీపీ నాయకులు, మార్కాపురం వైసీపీ ఇన్చార్జ్ అన్నా రాంబాబు తనయుడు కృష్ణ చైతన్య అన్నారు. బుధవారం రాత్రి గీతాంజలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ 18వ వార్డ్ ప్రకాష్ నగర్ లో కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కృష్ణ చైతన్య మాట్లాడుతూ జగనన్న పథకాలు తనకు వచ్చాయని చెప్పటమే, గీతాంజలి చేసిన పాపమా అంటూ ప్రశ్నించారు. ఆమె మృతికి కారణమైన వారిని చట్టప్రకారం శిక్షించాలని అన్నారు. గీతాంజలి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కె.వి.రమణారెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి జి.చెన్నారెడ్డి. పట్టణ కన్వీనర్ నూర్జహాన్, మాజీ ఎంపిటీసీ గౌసియా, తదితరులు పాల్గొన్నారు.



## ఏసీ కళ్యాణమండపం పునరుద్ధరణ ప్రారంభోత్సవంలో ఆమంచి



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీరాజ్యలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర్లు స్వామి వారి దేవస్థానం ఏసీ కల్యాణ మండపం పునరుద్ధికరణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్, సతీమణి ఆమంచి సుజాత విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆమంచితో పాటు సాబి నేని లలితబాబు, కంకట మోహన్ రావు, పల్లక సత్య నారాయణ, సాయిని లక్ష్మినారాయణ, చుండూరి శివ రామ కృష్ణ, బాణాల ఉమా మహేశ్వరరావు, అందె అంజయ్య, పొగడదండ సుబ్బారావు, రంగిశెట్టి సాంబశివ రావు, అచ్చింశెట్టి భానుమూర్తి, కాయల వెంకటరావు, యాసం ఉమా కోటేశ్వరరావు, పాలెశెట్టి రేణుకే శ్వరరావు, అందె గోపి, సోమిశెట్టి నరేష్, బాణాల సాంబయ్య, బాణా ల రాజా ఓరావు, గాత్రం ఉమామహేశ్వరరావు, యాదా సుబ్బ య్య ముసలయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాక్షస పాలనను తరిమేద్దాం

- పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న వైసీపీ రాక్షస పాలనను తరిమేద్దామని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు పట్టణంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టిడిపి ప్రవేశపెట్టిన పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీఎం జగన్ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారన్నారు. నిత్యం ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్. గౌస్ బాషా, మన్నం రమణయ్య, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), డివి మనోహర్, షేక్. ఖాజా రహంతుల్లా, హజరత్, దంతుల శంకర్ యాదవ్, పత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు సైన్యంలా పనిచేయాలి: దద్దాల



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో వాలంటరీలకు వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కనిగిరి ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ మన పార్టీకి ఎన్నెముకగా పనిచేసే వాలంటీర్ల ఒక సైన్యంలా పనిచేసి 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి కనిగిరి ఎమ్మెల్యే సీటును గిఫ్ట్‌గా ఇవ్వాలని అన్నారు. అనంతరం వాలంటరీలకు గిఫ్ట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరాం రెడ్డి, నందనవనం ఎంపిటిసి సూరిశెట్టి నారాయణస్వామి, సచివాలయ కన్వీనర్ మద్ది తిరుపతయ్య, నాయకులు, వాలంటరీలు పాల్గొన్నారు.

# మంత్రి బింగినపల్లిని పులివెందులలా మార్చవద్దు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: సాంప్రదాయ విలువలు కలిగి ప్రశాంతంగా ఉండే బింగినపల్లి గ్రామాన్ని ఫ్యాక్షన్, కక్షలు, కార్పన్యాలకు కేరాఫ్ అడ్రస్‌గా పులివెందులలా మా గ్రామాన్ని మార్చవద్దని మంత్రి ఆదిమూలపు సురేష్‌కు బింగినపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సూచించారు. బుధవారం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూడి రోసి రెడ్డి, ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు సన్నిబోయిన మాల కొండయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు నూకసాని శ్రీనివాసులు, నరసింహం, సుధాకర్, శివకోటయ్య, చప్పిడి చంద్రశేఖర్ తదితరులు పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం రాత్రి మంత్రి ఆదిమూలపు సురేష్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా బింగినపల్లి ఎంపీటీసీ సభ్యులు రవి రెడ్డి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి చిన్న చిన్న వ్యవహారాల సైతం కేసులు నమోదు చేయడము. సామాన్య ప్రజలను బెదిరించడం జరిగిందని వారు తెలిపారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని తెలుగుదేశం నాయ కులపై అక్రమ కేసులు పెడుతూ, ఇబ్బందులకు గురి చేయడం తగదు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కొండేపి శాసన సభ్యులు డోల బాల వీరాంజనేయ స్వా మి అక్రమ కేసులు బనాయించారని మాట్లాడడం వైసీ పీ నాయకుల ఆరోపణ నిజం కాదని వారు తెలిపారు. బింగినపల్లి అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడి ంది అన్నారు. నాడు మాజీ మంత్రి కీర్తిశేషులు దామ చర్ల ఆంజనేయులు హయాంలోనే అభివృద్ధికి పునాది వేయగా ఆ తరువాత రెండుసార్లు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులుగా గెలిచి పూర్తి అభివృద్ధి సాధించిన ఘనత స్థానిక శాసనసభ్యుడు స్వామికే దక్కుతుందన్నారు. ఎస్టీ కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మాణం, పైప్లైన్ నిర్మాణం చేసి వ్యక్తిగత నీటి కుళాయిలను ఏర్పాటు చేసి కాలనీవాసుల దాహం తీర్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఒక్క బోరు వేసి వాటర్ ట్యాంకుకు కనెక్షన్ ఇచ్చి ప్రారంభోత్సవం చేసి ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే సిమెంట్ రోడ్లు, పైప్ లైన్లు, డ్రైన్లు అన్ని కులాలకు స్మశాన వాటికలు, పక్కా గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## సంక్షేమ పథకాలు అందిస్తున్న వైసీపీని ఆదరించాలి: అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్న వైసీపి ప్రభుత్వాన్ని త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఆదరించాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు కాశిరెడ్డి నగర్‌లో కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ ఆదేశాల మేరకు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ గతంలో కొంతమందికే సంక్షేమ పథకాలు వచ్చేవని నేడు జగనన్న ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావు, ఏఎంసి మాజీ చైర్మన్ సరిత రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు, కౌన్సిలర్ దేవరాజ్, దాసరి మురళి, రామన బోయన శ్రీనివాసులు, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పులి రాజా, మూలే యోగి రెడ్డి, రామ సుబ్బారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, పాపశాని శ్రీనివాసరెడ్డి, కనమర్ల కృష్ణారెడ్డి, మీరావలి, మన్సూర్, కనుమర్ల పూడి లక్ష్మి, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అభ్యర్థి 'ఉగ్ర'ను గెలిపించండి: పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఐదేళ్లలో ప్రభుత్వం ఎక్కడ రోడ్లకు మరమ్మతులు కూడా చేయలేదని ఆరోపిం చారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్. గౌస్ బాషా, మార్నేని రామకృష్ణ, మన్నం రమణయ్య, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంక టేశ్వర్లు,డివి మనోహర్, ప్రసాద్ రెడ్డి, మాల్యాద్రి,శివ శంకర్ పాల్గొన్నారు.

**నేడు బైక్ ర్యాలీ...**

కందుకూరు రోడ్డులోని జాతీయ రహదారి వద్ద నుంచి పట్టణంలోని పలు పురవీధుల గుండా పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణ రెండవ ప్రాదేశిక వైసీపీ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ నేడు వైసిపి వీడి టిడిపిలో చేరుతున్న సందర్భంగా కళ్యాణ మండపంలో జరుగు సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరవుతున్నారన్నారు.

## వైఎస్సార్సీపీలోకి చేరికలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని పులికొండ పంచాయతీ పరిధిలోని మైలవరం గ్రామంలో టిడిపిని విడిచి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, సంతనూ తలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున కార్యాలయానికి వచ్చి మంత్రివర్యులు సమక్షంలో, మైలవరం గ్రామ నాయకులు గంగవరపు బాలకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంక టేశ్వర్లు, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, వైయస్సార్ పార్టీ నాయకులు దాసరి లక్ష్మీనారాయణ, పులి వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

## బాలికల గురుకుల పాఠశాల సందర్శన

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను బుధవారం జిసిడిఓ ప్రమోద సందర్శించారు. పాఠశాలలోనే సిబ్బంది వివరాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒకేషనల్ ల్యాబ్‌ను పరిశీలించారు. ఒకేషనల్ మెటీరియల్, రికార్డ్స్‌ను పరిశీలించారు. పనితీరు పట్ల ప్రమోద సంతృప్తి వ్యక్తం చేశారు.

# టీడీపీ కార్యకర్తపై వైసీపీ నాయకుడు దాష్టికం







తర్లుపాడు, మేజర్‌న్యూస్: టిడిపి కార్యకర్తలపై సర్పంచ్ కుటుంబ సభ్యులు దాష్టికంగా,దౌర్జన్యం చేస్తున్నారు. వీధి రౌడీల్లా సర్పంచ్ కుటుంబ సభ్యులు ప్రవర్తిస్తున్నారు. పోతలపాడు పంచాయతీలోని కందళ్లపల్లి గ్రామానికి చెందిన అప్పల బ్రహ్మ తేజ కుమార్‌పై పోతలపాడు సర్పంచ్ గాయం శ్రీనివాసులు రెడ్డి అన్న గాయం వెంకటేశ్వర రెడ్డి అలియాస్ బొర్రా రెడ్డి దౌర్జన్యం చేస్తున్నాడు. వీధి రౌడీల్లా ప్రవర్తిస్తూ తేజ్ కుమార్ కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. గత నాలుగు సంవత్సరాల నుంచి వీరి కుటుంబంపై వరుసగా దాడులు చేస్తున్నాడు. పని మీద బ్యాంకు కి వెళ్ళగా, బండి మా ఇంటి ముందు పెడతావా అంటూ తేజ్ కుమార్‌పై దాడి చేశాడు. టిడిపి ప్రభుత్వంలో వెలుగు కార్యాలయంలో వివోఏ గా పని చేస్తున్న తేజ్ కుమార్ ను బొర్రారెడ్డి సోదరుడు సర్పంచి అధికారాలు చేపట్టిన వెంటనే వివోఏ బాధ్యతల నుండి తొలగించారు. అతనికి రావలసిన 14 నెలల జీతం కూడా ఇవ్వకుండా అధికారులపై ఒత్తిడి తెచ్చాడు. దీంతో తేజ్ కుమార్ చేసేదేమీ లేక ఉన్నత చదువులు చదివి కూడా వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వీరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఒక్కటి కూడా లబ్ధి పొందకుండా అధికారులపై ఆంక్షలు విధించాడు. తేజ్ కుమార్ కు చెందిన సొంత భూమిని కూడా అధికారులపై ఒత్తిడి తెచ్చి వెబ్ ల్యాండ్ నుండి తొలగించి అనేక రకాల ఇబ్బందులకు గురిచేశాడు. మంగళవారం తేజ్ కుమార్ కు అతని భార్యకు ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దూషించాడు. తేజ్ కుమార్ భార్యకు ఒక సచివాలయ ఉద్యోగికి అక్రమ సంబంధం ఉందంటూ గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేశాడు. దీంతో సర్పంచ్ అన్న బొర్రయ్యను ఎదిరించలేక, మనస్థాపానికి గురై బుధవారం ఉదయం పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు బాధితుడు తేజ్ కుమార్ తెలిపాడు. సర్పంచ్ అన్న బొర్రయ్య వీధి రౌడీల్లా ప్రవర్తిస్తూ గ్రామంలోని టిడిపి కార్యకర్తలపై పలు దౌర్జన్యాలు చేస్తుంటాడు. ఇదేమిటి అని ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తుంటాడు. సర్పంచ్ కుటుంబ సభ్యుల ఆగడాలను, దౌర్జన్యాలను చెప్పుకొనలేక, వారిని ఎదిరించలేక తీవ్ర మనస్థాపానికి గురవుతున్నట్లు,తీవ్ర ఆవేదనకు లోనవుతున్నట్లు సమాచారం. పురుగు మందు తాగి అపస్మార్క స్థితిలో ఉన్న క్షతగాత్రుడు తేజ్ కుమార్ ని 108 వాహనం ద్వారా జిల్లా వైద్యశాల కి అతని కుటుంబ సభ్యులు తరలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న అప్పల తేజ్ కుమార్ ని మార్కాపురం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల నారాయణరెడ్డి,పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, ఉడుముల చిన్నపరెడ్డి,జనసేన ప్రధాన కార్యదర్శి బొందలి కాశీరాం సింగ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్వి సురేష్, తర్లుపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు శ్రీనివాసులు వీరిశెట్టి శ్రీనివాసులు, అవుల వెంకట్, నాగుల్ మీరా తదితరులు వెళ్లి పరామర్శించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు తర్లుపాడు ఎస్సై వేముల సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించండి

... మరింత అభివృద్ధి చేస్తాను: ముత్తుముల

- రాష్ట్ర భవిష్యత్తు కోసమే బీజేపీ జనసేనలతో టీడీపీ పొత్తు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే, గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తానని గిద్దలూరు టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. బెస్తవారిపేట మండలం, శంఖారావం కార్యక్రమంలో టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి, జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు పాల్గొని గ్రామంలో ఇంటింటికి





తిరిగి టీడీపీ జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. గ్రామానికి విచ్చేసిన అశోక్ రెడ్డికి గజమాలతో ఘన స్వాగతం పలికి మంగళహారతులతో ఘణ స్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక నియంత పాలనను ప్రాలద్రోలటానికి పూరించిన కార్యక్రమమే శంఖారవం అని, రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో అన్నీ వర్గాల ప్రజలు నష్టపోయారని, బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం, యువత భవిష్యత్తు కోసం, మహిళా సాధికారత కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసమే బీజేపీ జనసేనలతో టీడీపీ పొత్తు అని, రాబోయే ఎన్నికలు ఒక అవినీతి పాలకునికి అభివృద్ధి చేసే నాయకునికి అని రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు తీగిరెడ్డి భూపాల్ రెడ్డి, చింతం చిన్న వెంకటయ్య, బండ్లమూడి బాలేశు, బండ్లమూడి శాయన్న, బైరెడ్డి వెంకట రెడ్డి, మాచర్ల భూపాల్ రెడ్డి, మరియు జనసేన జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు, జిల్లా సంయుక్త కార్యదర్శి కె.బాల రంగయ్య, బెస్తవారపేట మండల అధ్యక్షుడు ముంతల మధు సుదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు దమ్ము తిరుపాలు, కువ్వరపు దేవరాజ్, సంయుక్త కార్యదర్శి దూదేకుల హుస్సేన్, కంభం మండల అధ్యక్షుడు తాడిసెట్టి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి ప్రవీణ్, ఎస్.నారాయణ, శివ కేశవ, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన సీఎం జగన్‌తోనే సాధ్యం

- జడ్పీ చైర్ పర్సన్ వెంకాయమ్మ - దర్శి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శివప్రసాద రెడ్డి







తాళ్లూరు, మేజర్‌న్యూస్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద రెడ్డి అన్నారు. మండలంలోని తురకపాలెం గ్రామంలో మన ఊరికి..మన శివన్న కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలో కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ అనేక పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. దర్శి ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే శివ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అన్ని విధాల అండగా ఉంటానన్నారు. నేను గెలిచిన మీలో ఒకడిగానే ఉంటానన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి కార్యకర్తను కలుపుకొని నియోజకవర్గంలో మరోసారి పార్టీ జెండా ఎగురవేద్దామన్నారు. సాధారణ ఎన్నికల్లో తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థతో అన్ని సేవలు ఇంటి వద్దనే అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి ,మాజీ ఎంపీపీ పోశం మధుసూదనరెడ్డి, మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి ఐవి సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు కోట శివలక్ష్మి, వెంకట రామిరెడ్డి, చిమాట సుబ్బారావు, మందా శ్యాంసన్, ఎంపీటీసీ అనపర్తి పుల్లమ్మ యోహాను, జేసీఎస్ కన్వీనర్ వై.శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్ పర్సన్లు కుమ్మిత జయ రామిరెడ్డి, వై.యలమంద రెడ్డి, మాజీ ఎంపీపీ కోట రామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ పులి ప్రసాదురెడ్డి, జిల్లా యూత్ వింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి భీమిరెడ్డి నాగ మల్లేశ్వరరెడ్డి, జిల్లా పార్లమెంట్ యూత్ ప్రధాన కార్యదర్శి జక్కల రామకృష్ణ, సొసైటీ మాజీ డైరెక్టర్ గువ్వల వెంకట శ్రీనివాసులు రెడ్డి, నాయకులు గుజ్జల యోగిరెడ్డి, సంగు కొండారెడ్డి, మేకల కొండయ్య, కటకంశెట్టి శ్రీనివాసరావు, గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఏ.ఇంద్రా సేనా రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

## తృణ దాన్యాలతో వంటల ప్రదర్శన

వేటపాలెం, మేజర్‌న్యూస్: పోషణ పక్వాడ ప్రోగ్రాంలో బాగంగా బుధవారం వేటపాలెం మండలంలోని కొత్తపేట సెక్టార్‌లో వివేకానంద నగర్ అంగన్వాడీ సెంటర్ నందు కార్యక్రమంను నిర్వహించటం జరుగుతుంది. దీనిలో భాగంగా తృణ ధాన్యాలతో తల్లులకు వంటలను తయారుచేసి చూపించటం జరిగింది. తృణ ధాన్యాలతో తయారు చేసిన వంటలతో ప్రదర్శనను ఏర్పాటు చేయటం జరిగింది. తల్లులకు వంటల పోటీలను నిర్వహించటం జరిగింది. గర్భవతులు, బాలింతలు, 6 నెలల - 3 సం.ల పిల్లల గృహాలను సందర్శించి వారికి 1000 రోజుల సంరక్షణపై, తృణ ధాన్యాలపై అవగాహనా కల్పించి చివరగా ర్యాలీతో ముగించటం జరిగింది.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో డిప్లమో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థినీలకు బుధవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఈతముక్కల, కందుకూరు ప్రైవేట్ పాలిటెక్నిక్, సెయింట్ ఆన్స్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ వేటపాలెం, పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ ఆఫ్ సైన్సెస్ పాలిటెక్నిక్, రైజ్ ఒంగోలు విద్యార్థినీలు పాల్గొన్నారు. చెన్నైకు చెందిన ప్రముఖ కంపెనీ గోద్రేజ్ కన్స్యూమర్ ప్రాడక్ట్సుకు చెందిన హెచ్‌ఆర్ విభాగం, ఇంజనీరింగ్ ఎక్స్‌పర్ట్స్ పాల్గొన్నారు. వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూల అనంతరం 31 విద్యార్థినీలను ఎంపిక చేశారన్నారు.

## బాధిత కుటుంబానికి అన్ని అండగా ఉంటాం

- కందుల నారాయణరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని తర్లుపాడు మండలంలోని కందల్లపల్లి గ్రామ వాస్తవ్యుడైన అప్పల బ్రహ్మ తేజ కుమార్ ఆ గ్రామ వైసిపి నాయకుడైన సర్పంచ్ గాయం వెంకటేశ్వర్ రెడ్డి అలియాస్ బొర్రయ్య దాష్టికాలకు బలై ఆత్మహత్య ప్రయత్నం చేశారు. బ్రహ్మ తేజను గ్రామస్తులు వెంటనే మార్కాపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వారిని పరామర్శించడానికి మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి విచ్చేసి బాధిత కుటుంబానికి అన్ని అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ వైసీపీ అరాచకాలకు అంతే లేదని విద్యావంతుడైన బ్రహ్మ తేజ బీకాం కంప్యూటర్ చదివాడని తరువాత గ్రామ పొదుపు సంఘాల్లో వివోగా పని చేస్తున్నారని గత 11 నెలల నుంచి జీతం రాకుండా వైసిపి నాయకుడైన బొర్రయ్య అడ్డుకుంటున్నాడని ప్రశ్నించినందుకు చివరకు కుటుంబ సభ్యులను మహిళలను సైతం నానా దుర్భాషలాడారని సభ్య సమాజం వినకూడని మాటలు మాట్లాడారని దాంతో బ్రహ్మ తేజ పురుగు మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడని ఇతనికి ఏదైనా జరిగితే వైసీపీ నాయకులదే బాధ్యత అని, తక్షణమే పోలీస్ శాఖ వారు కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్టు చేయాలని లేనిచో ఆందోళన ఉదృతం చేసి బాధితులకి న్యాయం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా సదరు గ్రామస్తులు మాట్లాడుతూ వైసీపీ నాయకుల ఆగడాలు ఎక్కువయ్యాయని పోలీసులు సదరు కుటుంబానికి న్యాయం చేయాలని విన్నవించారు. బాధితుల్ని పరామర్శించిన వారిలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, తర్లపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి ఉన్నారు.

## 2వ రోజు కృషి సఖి శిక్షణ

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఏపీసీఎన్ఎఫ్, సెర్ప్ సంయుక్తంగా కృషి సఖి 5 రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా చీరాల డివిజన్ లోని చినగంజాం, చీరాల, వేటపాలెం మండలాల నుండి ఎంపిక కాబడిన కృషిసఖిలకు వేటపాలెంలో 3 రోజులు ఫీల్డ్ స్థాయి శిక్షణ నిర్వహించడం జరుగుతుంది. రెండవ రోజు ఏ గ్రేడ్ మోడల్‌లో పంటలు వేయడం, అలాగే 365 రోజులు కిచెన్ గార్డెన్స్ వేయడం, ఎటిఎం మోడల్‌లో కూరగాయలు, ఆకుకూరలు వేసుకోవడంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ్, మండల ఏపీఎం శ్రీనివాసరావు, చీరాల డివిజన్ ఏపీసీఎన్ఎఫ్ మాస్టర్ ట్రైనర్ భారతి, యూనిట్ ఇంఛార్జిలు, ఐసిఆర్పిలు, కృషిసఖీలు హాజరవడం జరిగింది.

## ఆవుల రమణమ్మకు సిల్వర్ కాయిన్ ఎన్టీఆర్ మెమెంటో

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తిరగల దిన్నె గ్రామానికి చెందిన గ్రామ టిడిపి యూనిట్ ఇంచార్జ్ ఆవుల రమణమ్మ కు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఏర్పాటుచేసిన సిల్వర్ కాయిన్‌తో ఉన్న ఎన్టీఆర్ మెమెంటోను టిడిపి మహిళా రాష్ట్ర కార్యదర్శి కుంజేటి సుభాషిని అందజేశారు. టిడిపిలో ఆమె



చేస్తున్న క్రియాశీలక పాత్ర నేపథ్యంలో మేమేంటో అందించడం జరిగిందన్నారు. ఉగ్ర నరసింహారెడ్డి సమకూర్చిన సిల్వర్ కాయిన్ ఎన్టీఆర్ మెమెంటోను బుధవారం టిడిపి కార్యాలయంలో టిడిపి మహిళలు రవమణమ్మకు అందజేశారు.

## సమస్య ఏదైనా.. సచివాలయాల ద్వారా పరిష్కారం

కొండపి, మేజర్‌న్యూస్: సమస్య ఏదైనా.. సచివాలయల ద్వారా గ్రామ స్థాయిలో పరిష్కారం అవుతాయని రాష్ట్ర పురపాలక మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. మంత్రి బుధవారం మండలం లో విస్తృత పర్యటన చేశారు. ఈసందర్భంగా మండలంలో పలు నూతన సచివాలయ భవనాలతో పాటు,



ఆర్బీకె, వెల్నెస్ సెంటర్‌లను ప్రారంభించారు. వెన్నూరు చోడవరం, పెరిదేపి, నెన్నూరుపాడు, అనకర్లపూడి,పెద్దకండ్లగుంట, చిన్న కండ్లగుంట గ్రామాల్లో కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన సచివాలయ భవనాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పొగాకు రెల్లింగ్ పనులు చేసే కూలీల తో మాట్లాడారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలను, సంక్షేమ పథకాలు వివరించారు. చిన్నారులు, యువత, వాలంటీర్స్ తో కలిసి సరదాగా సెల్ ఫిలు దిగారు. ప్రతి ఒకరితో మాట్లాడారు. సమస్యల పరిష్కారం చూపిస్తామని హామీలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆయన వెంట తహసీల్దార్ బీ. కిరణ్ కుమార్, ఎంపీడీఓ నాగమణి, ఇంజనీరింగ్ శాఖధికారులు, సచివాలయల సిబ్బంది, జడ్పీటీసీ మారెడ్డి అరుణకుమారి, వైస్ ఎంపిపిలు కోటరాజు, వి.వి.ప్రసాద్, నాయకులు కోటిలింగయ్య, సుబ్బారావు, ఆయా గ్రామాల నాయకులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.